ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :265 19 బుధవారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

## పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి

- నిషేధిత జాబితా భూములకు నైతిక బాధ్యత వహించాలి
- సారీలు చెప్పి సరిపు చ్చుకోవడం కుదరదు
- బాధితుల కోసం జనతా గ్యారేజ్ తెరిచే ఉంటుంది
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్



02

## బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

- 22ఎ నిషేధిత జాబితా పేరుతో దోపిడీకి స్కెచ్
- రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల రాజేందర్



02

## బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం



- ఇష్టం వచ్చినట్లుగా ఓట్లు తొలగించడం అన్యాయం
- 22శాతం ఓట్ల తొలగింపు దుర్మార్గపు చర్య
- తెలంగాణలో సర్ ప్రక్రియను పొడిగించాలి
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్18( ప్రజావిక్షణం ):
2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుం దంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ తరహాలో ఎన్నికల సంఘాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకుందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ...మిగతా 2 లో...



# హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ...

- ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప యోధుడు
- 2029లో మళ్లీ కాంగ్రెస్‌కే అధికారం ఖాయం
- బిఆర్ఎస్‌లా సొంతవాళ్లకు పదవులు ఇవ్వలేదు
- ఉద్యమకారులను గుర్తించి ఆదుకుంటున్నాం
- విగ్రహావిష్కరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్18( ప్రజావిక్షణం ):
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

...మిగతా 2 లో...



# తాగునీటికే తొలి ప్రాధాన్యం... పంటలకూ భరోసా కల్పించాలి...

- ఎల్‌నినో వేళ ప్రతి నీటి చుక్కకూ లెక్క ఉండాలి
- అందుబాటులో ఉన్న నిల్వల ఆధారంగానే నిర్ణయాలు
- కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నిల్వలు
- నాగార్జునసాగర్‌లో 164 టీఎంసీల నీరు.. ఇంకా 47 శాతం వరద జలాలకు అవకాశం
- సింగూరు మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం
- అంతర్రాష్ట్ర జల వివాదాలపై పటిష్ట వాదనకు సమగ్ర కార్యాచరణ
- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్18( ప్రజావిక్షణం ):
ఆకాశం వైపు ఆశగా చూడటం ఒక్కటే జల నిర్వహణ కాదు... ఆనకట్టలో ఎంత నీరుంది, అందులో నిజంగా వినియోగించగలిగేది ఎంత, తాగునీటికి ఎంత కాపాడాలి, నిలువునా ఉన్న పంటకు ఎంత అందించగలం అన్న ప్రతి లెక్కలో శాస్త్రీయత, వాస్తవికత ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి కొనసాగుతున్నందున 'తాగునీటి భద్రతకు తొలి ప్రాధాన్యం... అదే సమయంలో అందుబాటులో ఉన్న నీటితో ఖరీఫ్ పంటలకు గరిష్ఠ రక్షణ' అనే సూత్రంతో ముందుకు సాగాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ...మిగతా 2 లో...

## కెబిఆర్ పార్క్ చుట్టూ వన్‌వే అమలు

- ఏడాదిన్నరపాటు అమలు కానున్న ఆంక్షలు
- ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం
- ట్రాఫిక్ సూచనలను పాటించాలన్న సజ్జన్నార్

హైదరాబాద్,ఆగస్ట్18( ప్రజావిక్షణం ):
హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే ట్రాఫిక్ అమల్లోకి వచ్చింది. 18న అమల్లోకి వచ్చిన ఈ ప్రక్రియ నుంచి ఏడాదిన్నరపాటు కేబీఆర్ పార్క్ మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలు పాటించాల్సి ఉంటుంది. హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టిన 7 ఫ్లై ఓవర్లు, 7 అండర్ పాస్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకే వన్ వే ట్రాఫిక్ అమలు చేస్తున్నట్లు సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...



## హరీష్ రావు కాదు.. అబద్దాల రావు

- మరోమారు మంత్రి పొంగులేటి విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్18( ప్రజావిక్షణం ):
మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్దాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని.. దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారని సెటైర్లు గుప్పించారు. మంగళవారం హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని అన్నారు. ఆయన ఎత్తు పెరగడం కాదని.. విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలని మంత్రి వ్యగ్యంగా మాట్లాడారు. ఎవరికీ అన్యాయం జరగనివ్వోమని అన్నారు. ప్రభుత్వ భూములు కాకపోతే కచ్చితంగా వాటిని 22ఏ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో మాదిరిగా తాము బుకాయించడం లేదని చెప్పారు. కేంద్రం, ఎన్నికల సంఘం, బీఆర్ఎస్ కలిసి ఓట్లను తొలగించే కుట్రను చేస్తున్నాయని.. వారి పప్పులు ఉడకనివ్వబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

## పేదల భూములను లాక్కుంటూ పోతే చూస్తూ ఊరుకోం

- టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే భూలక్ష్మి కింద ఎకరం పంపిణీ
- పేదలకు భూమి పంపిణీ అత్యావశ్యకం...
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్18( ప్రజావిక్షణం ):



తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పేదల భూము లను రేవంత్‌రెడ్డి లాక్కుంటే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. మంగళ వారం హైదరాబాద్‌లోని బంజా రాహిల్స్.. టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పినా.. ఆచరణలో మాత్రం సామాజిక న్యాయం ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని భూమిలేని పేదలకు ఎకరం చొప్పున భూమి ఇచ్చేలా 'భూ లక్ష్మి పథకం' అమలు చేస్తామని ఆ పార్టీ అధినేత్రి కవిత ప్రకటించారు. రాష్ట్రంలో భూమి పంపిణీ అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భూమి కేవలం లావాదేవీల అంశంగా కనిపించవచ్చని, అయితే పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి జీవనాధారమని కవిత వ్యాఖ్యానించారు. ...మిగతా 2 లో...

## నేను కూడా దిమాగీ నక్సలైట్‌నే

- ప్రధాని మోడీ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ కామెంట్

న్యూఢిల్లీ,ఆగస్ట్18( ప్రజావిక్షణం ):
ప్రశ్నించే వారంతా దిమాగీ నక్సల్స్ అంటూ తాజాగా ఆప్ కనన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇప్పటికే చిదంబరం తదితరులు ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా అరవింద్ కేజ్రీవాల్ కూడా మోడీ వ్యాఖ్యలకు ఘాటుగానే స్పందించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దిమాగీ నక్సల్స్ అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగుతూనే ఉంది. మోదీ వ్యాఖ్యలపై స్పందించిన ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. తను దిమాగీ నక్సల్ అయినందుకు గర్వపడుతున్నానని చెప్పారు. తను నిజమైన దేశభక్తుడినని.. బీజేపీకి భయపడేవాడిని కాదని అన్నారు. 80వ స్వాతంత్య్ర వేడుకల్లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయిన విషయం తెలిసిందే. దేశంలో ఆయుధాలు పట్టి అడవుల్లో ఉండే నక్సల్స్ ను అంతం చేశామని..

ప్రజావీక్షణం దినపత్రిక

# హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహావిష్కరణ...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. అమరవీరుల స్థూపానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందో పాపన్న విగ్రహానికి కూడా అంతే ప్రాధాన్యం ఉండాలని అన్నారు. బీసీ నేతల విజ్ఞప్తి మేరకు నెక్లెస్ రోడ్డుపై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డా మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదేనని అన్నారు. కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన డబ్బుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. అర్హత ఉన్న గీత కార్మికులకు పెన్షన్లు అందించేలా ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఇరిగేషన్ కాల్వలపై ఈత, తాటి చెట్లను పెంచే చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే గౌడ సామాజికవర్గం సహకారంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి పనిచేస్తున్నామని, తమ కాంబినేషన్‌లో 2029లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో తెలంగాణ బహుజనుల తెలంగాణగా మారుతుందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సర్వాయి పాపన్న ఆలోచనలకు అనుగుణంగా పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. గత పదేళ్ల పాలనపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు కులవృత్తులు చేసుకోవాలని చెప్పారని, తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 'కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్ అయితే.. మాది సోషల్ జస్టిస్' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 117 సీట్లు వస్తాయని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలదేనని, మరోసారి పాత పాలనకు వెళ్లకుండా ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కుటుంబంలా పనిచేస్తోందని, ఏ సమస్య ఉన్నా చర్చించి పరిష్కరించుకునే విధానాన్ని అనుసరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నాయకులతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బిఆర్ఎస్‌తో పోలిస్తే రెండింతలుగా భూ ఆక్రమణలు

మొదటిపేజీ తరువాయి

గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాల కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజలకు కేటాయించిన భూములు, పరిశ్రమల కోసం ఇచ్చిన స్థలాలు, చివరకు ప్రభుత్వమే లేలవుట్లు వేసి విక్రయించిన భూములను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని ఈటల మండిపడ్డారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం వెనుక భూమాఫియాకు అప్పగించే కుట్ర ఉందని ఆరోపించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేసినప్పటికీ భూములను లాక్కునే ప్రభుత్వాల విధానంలో ఎలాంటి మార్పు రాలేదని ఈటల విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూ దందాలకు పాల్పడితే.. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదే భూములను సెటిల్‌మెంట్ చేసుకుంటోందని ఆరోపించారు. గతంలో జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఖర్చు చేసిన డబ్బులు ఇలాంటి భూ దందాల ద్వారా వచ్చినవేనంటూ ఈటల సంచలన ఆరోపణలు చేశారు. గల్ఫ్ ఆయిల్ కంపెనీకి చెందిన భూములు ఫీనిక్స్ కంపెనీ ద్వారా ఎలా చేతులు మారాయో అందరికీ తెలుసని ఈటల పేర్కొన్నారు. ఈ వ్యవహారాల్లో పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పేదలు, రైతులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ మాఫియాలకు కొమ్ముకాయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూ అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అయితే, ఈ సమావేశంలో ఈటల చేసిన ఆరోపణలపై ప్రభుత్వం లేదా సంబంధిత వర్గాల స్పందన వెలువడాల్సి ఉంది.

# పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి

మొదటిపేజీ తరువాయి

మీ భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి విడిపించే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు రిజిస్ట్రార్ ఆఫీస్ చుట్టూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. పొంగులేటి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా, కష్టార్జితంతో సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో ఉంటే ఫోన్ చేయాలంటూ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చిందని, అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదని హరీశ్‌రావు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన టోల్ ఫ్రీ నంబర్ పని చేయకపోయినా మా జనతా గ్యారేజ్ అంటే తెలంగాణ భవన్ తలుపులు మీకోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని హరీశ్‌రావు అన్నారు. మూసిపరివాహక ప్రాంతంలోని ఇండ్లను హైడ్రా కూలగొట్టే ప్రయత్నం చేసినప్పుడు జనతా గ్యారేజ్ తలుపు తట్టారని, అప్పుడు వాళ్లకు న్యాయం చేశామని అన్నారు. అదేవిధంగా నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని వ్యాఖ్యానించారు. రాత్రికి రాత్రే కాలనీల్లో ప్రభుత్వం అమ్మిన భూములు, హెచ్ఎండీఏ అమ్మిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. 'మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు నా చేతిలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తప్పు చేశారు.. సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా? ఇది 30 శాతం గవర్నమెంట్... ఏ పని కావాలన్నా 30శాతం కమీషన్ అడుగుతున్నారని అంటూ విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో ఉందని.. మరి సీఎం ఎక్కడ మీసేవకు వెళ్లి దరఖాస్తు చేసుకున్నారో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. నిషేధిత భూములతో పాటు ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాల నుంచి తొలగించిన భూముల లిస్ట్‌ను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి కలిసి కుట్ర చేస్తున్నారని.. తప్పు వారు చేసి అధికారులపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులూ జాగ్రత్త.. మీరు తప్పు చేస్తే రేపు మీరే బలవుతారు. మీ కమీషన్ల కోసం పెన్ను పోటుతో ప్రజల జీవితాలను బలి చేయొద్దు. రేపు ఎప్పుడు అసెంబ్లీ పెట్టినా నిషేధిత భూములపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నిలదీస్తుంది.. ప్రజలకు అండగా ఉంటుంది.

# తాగునీటికే తొలి ప్రాధాన్యం...

మొదటిపేజీ తరువాయి

# పంటలకూ భరోసా కల్పించాలి...

మంగళవారం జలసౌధలో రాష్ట్రంలోని జలాశయాల నీటిమట్టాలు, ప్రవాహాలు, మిగిలిన ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి అవకాశాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాబోయే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో భారీగా వర్షాలు కురుస్తాయని, ఎగువ నుంచి పెద్దఎత్తున వరదలు వస్తాయని ముందుగానే ఊహించుకొని నీటి నిర్వహణ ప్రణాళికలు రూపొందించడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం చేతిలో ఉన్న నీరే ప్రామాణికం కావాలి... నమ్మదగిన ప్రవాహాలే అంచనాలకు ఆధారం కావాలి... వర్షపాతంపై శాస్త్రీయ విశ్లేషణెలి నిర్ణయాలకు దిక్సూచి కావాలి అని స్పష్టం చేశారు. మన విధానం సమతుల్యంగా, వివేకవంతంగా ఉండాలి. ప్రజల తాగునీటి అవసరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకూడదు. అదే సమయంలో తాగునీటి అవసరాలకు మించి అందుబాటులో ఉన్న నీరు జలాశయాల్లో ఉన్నప్పుడు పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండకూడదు. ప్రతి నీటి విడుదల నిర్ణయం వాస్తవంగా వినియోగించగల నిల్వలు, నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే జరగాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రధాన జలాశయాల్లో మొత్తం 973.68 టీఎంసీల సామర్థ్యానికి గాను 746.12 టీఎంసీల నీరు ఉండి, 76.63 శాతం నిల్వలు నమోదయ్యాయని సమీక్షలో వెల్లడైంది. గోదావరి బేసిన్‌లో 306.20 టీఎంసీల సామర్థ్యానికి 208.38 టీఎంసీలు, అంటే 68.1 శాతం నీరు అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం సుమారు 164 టీఎంసీల నీటి నిల్వ ఉందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు స్థూల సామర్థ్యం సుమారు 312 టీఎంసీలు కాగా, ఇంకా దాదాపు 47 శాతం మేర వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 6.4 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాలను అత్యంత జాగ్రత్తగా అంచనా వేయాలని మంత్రి సూచించారు. అయితే జలాశయాల్లో కనిపించే స్థూల నిల్వ శాతాలను మాత్రమే చూపించి పరిస్థితి ఎంతో ఆశాజనకంగా ఉందన్న భావన కలిగించవద్దని అధికారులను మంత్రి హెచ్చరించారు. స్థూల సామర్థ్యం ఎంత? లైవ్ స్టోరేజ్ ఎంత? . అంతర్రాష్ట్ర జల వివాదాలపై కూడా మంత్రి విస్తృతంగా సమీక్షించారు. ట్రిబ్యునల్‌లో కొనసాగుతున్న విచారణలు, సుప్రీంకోర్టులోని కేసులు, కృష్ణా జలాల నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పరిధి తదితర అంశాలపై ఇంజినీరింగ్, న్యాయ విభాగాల అధికారులు సమన్వయంతో సంక్షిప్తమైనా సమగ్రమైన నోట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నీరు ప్రకృతి ఇచ్చే సంపద మాత్రమే కాదు... ప్రజల భవిష్యత్తుకు ప్రభుత్వం నిర్వహించాల్సిన బాధ్యత. తాగునీటిని కాపాడాలి... రైతు పంటను నిలబెట్టాలి... రేపటి అవసరాన్ని విస్మరించకుండా నేటి అవసరాన్ని తీర్చాలి. అందుకే ఈ సమయంలో ప్రతి టీఎంసీకి లెక్క ఉండాలి... ప్రతి విడుదలకు శాస్త్రీయ కారణం ఉండాలి... ప్రతి నిర్ణయంలో రైతు ప్రయోజనం, ప్రజల తాగునీటి భద్రత ప్రతిబింబించాలి' అన్న దిశలో అధికారులు పనిచేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (అడ్మినిస్ట్రేషన్) టి. శ్రీనివాస్, ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఓ అండ్ ఎం, క్వాలిటీ కంట్రోల్) ఆర్. మధుసూదన్ రావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కెబిఆర్ పార్క్ చుట్టూ వన్‌వే అమలు

మొదటిపేజీ తరువాయి

పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు, రోడ్ నెం.45 మీదుగా ఐటీ కారిడార్‌కు వెళ్లే వాహనదారులు.. కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి బసవతారకం, ఫిల్మ్ నగర్ మీదుగా రోడ్ నెం.45 చేరుకొని అక్కడి నుంచి ఐటీ కారిడార్‌కు చేరుకోవచ్చని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. హెచ్- సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ.1300 కోట్ల వ్యయంతో కేబీఆర్ పార్కు చుట్టూ వీటి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ పార్కు చుట్టూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు పార్కు చుట్టూ వన్ వే చేశామని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో చాలామంది ప్రజలు సంతోషిస్తున్నారని తెలిపారు. 'కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే కి సహకారం అందిస్తున్నందుకు అందరికి ధన్యవాదములు. అగ్రసేన్ చౌరస్తా రోడ్ నం 45, చెక్ పోస్ట్, వెంకటగిరి దగ్గర కాస్త ఇబ్బంది కలిగింది. డ్రోన్స్ ద్వారా కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నామన్నారు. ఇంకా కొన్ని చోట్ల సూచికలు పెట్టాల్సి ఉంది. సాంకేతికతను ఉపయోగించి ఇంకా ఎటువంటి మార్పులు చేయాలో చూస్తాం. ముఖ్యంగా కొంత మంది సూచనలు పాటించకుండా వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు ఇచ్చే సూచనలు పాటిస్తూ వాహనదారులు ముందుకు వెళ్లాలని సూచిస్తున్నామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# పేదల భూములను లాక్కుంటూ పోతే చూస్తూ ఊరుకోం...

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా అసైన్డ్ భూములనే తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకుందని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సోదరులపై కూడా కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వారి ఆధ్వర్యంలో భూ దోపిడీ జరుగుతోందని ఆరోపిస్తూ.. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనను తీవ్రంగా విమర్శించారు. రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల ప్రభావం ప్రభుత్వంలో కొనసాగుతోందని ఆమె ఆరోపించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి.. గత 31 నెలల్లో ఆ అంశాన్ని ఎందుకు పట్టించుకోలేదని కవిత ప్రశ్నించారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే ముందు కేబినెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ సలహాదారుల నియామకాల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఒకే రోజు శివధర్‌రెడ్డి, వీహెచ్‌లను సలహాదారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, అయితే ఇద్దరి వేతనాల్లో తేడా ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఆర్టీఐ కమిషన్‌లో ఒక్క బీసీకి కూడా అవకాశం కల్పించలేదని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నియామకాల్లో సామాజిక న్యాయం పాటించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం కొనసాగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కవిత సూచించారు.విజయశాంతి లాంటి ఉద్యమకారులను పక్కన పెట్టి.. మంత్రి పదవి ఇవ్వకుండా ఎమ్మెల్సీ పదవితో సరిపెట్టారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి చెప్పేది సామాజిక న్యాయం.. కానీ ఆచరణలో మాత్రం అటవికా న్యాయమని విమర్శించారు. అప్పర్ క్లాస్ మాట్లాడితే ఒక రకమైన చర్యలు.. లో క్లాస్ మాట్లాడితే మరో రకమైన చర్యలు తీసుకుంటారా ఇదేనా రేవంత్‌రెడ్డి సామాజిక న్యాయం? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

# బిజెపి జేబుసంస్థగా కేంద్ర ఎన్నికల సంఘం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో తెలంగాణలో ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ ఫామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు. దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వచ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతి పౌరుడి ఓటు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోందని అన్నారు. హైదరాబాద్ నగరంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) అనేక ప్రాంతాల్లో ఓటర్ల ఇళ్లకు వెళ్లలేదని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ముఖ్యంగా పేదలు, వలస కూలీల ఓట్లే పెద్ద సంఖ్యలో తొలగించారని విమర్శించారు. 2002 నాటి ఓటర్ల జాబితా ఎంతమందికి అందుబాటులో ఉందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎలాంటి కారణం లేకుండా 73 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించిందని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. మొత్తంగా 92 లక్షల ఓట్లను ప్రశ్నార్థకం చేశారని పేర్కొన్నారు. డీలిమిటేషన్, పోలింగ్ కేంద్రాల మార్పు కారణంగా 2002 నాటి ఓటర్ల వివరాలతో ప్రస్తుత జాబితాను సరిపోల్చడంలో అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు.

లక్షలాది మంది ఓట్లను తొలగించి ప్రజాస్వామ్య దేశంగా ఎలా చెప్పుకుంటామని మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరిగిన తొలగింపులపై సమగ్రంగా పరిశీలించి అర్హులైన ఓటర్లకు తిరిగి ఓటు హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
19 బుధవారం ఆగస్టు 2026
3
www.prajaveekshanam.in

# సంపాదకీయం

## ముష్కరుల కదలికలపై కన్నేయాలి!

గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన వెనక ల్‌ఖైదా అనుబంధ సంస్థల ప్రమేయం ఉన్నట్లు అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి. ఐక్యరాజ్య సమితి కూడా దీనిని గుర్తించింది. భారత్‌లో దాడులకు అల్‌ఖైదా పథకాలు రచిస్తోందని, అనుబంధ సంస్థలను పూరోత్సహిస్తోందని అంటున్నారు. ఢిల్లీ ఎర్రకోట ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయ పడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటికిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. తరవాత ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇస్లామిక్ టెర్రరిస్టులు లక్ష్యం భారత్ దాడులు జరిగిన ప్రతిసారీ రుజువు అవుతూనే ఉంది. ఈ విషయంలో వారికి గట్టి బుద్ది చెప్పకపోతే దేశం మరిన్ని దాడులకు గురికాక తప్పదు. ఇదిలావుంటే పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ హిందువులపై అక్కసు వెళ్లగక్కారు. దేశ విభజన సమయంలో దాదాపు 30 శాతంగా ఉన్న హిందువులు ఇప్పుడు 3 శాతానికి పడిపోయారు. బెదిరింపులు, ఒత్తిళ్లతో మతమార్పిళ్లు చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. పాక్‌లో ఇప్పుడున్న 3శాతం మంది హిందువుల ను పాక్ ముస్లింలు భరించే స్థితిలో లేరని జర్దారీ చేసిన వ్యాఖ్యలు మనకు ఓ హెచ్చరిక లాంటివి. ఈ క్రమంలో ప్రతి ఉగ్రదాడి వెనక పాక్ హస్తం ఉండడంతో పాటు, నిరంతరం అది ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూనే ఉంది. ఇటీవవల పాక్‌కు చెందిన మాజీమంత్రి ఒకరు లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్‌కు శిష్యుడినని ప్రకటించుకున్నారు. ఇవన్నీ కూడా తేలికగా తీసుకోరాదు. కేవలం ఆపరేషన్ సిందూర్‌తో ఇది సమిసి పోలేదని గుర్తించాలి. ఎప్పటికప్పుడు దాడుల ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి కదలికలను ప్రజలు కూడా గుర్తించాలి. మన పక్కన ఎవరు ఏం చేస్తున్నారో కన్నేసి ఉంచాలి. ఎందుకంటే మత మార్పిళ్లు, దాడులు ఆయుధంగా ఇస్లామిక్ ఉగ్రవాదులు నిరంతరం పంజా విసురుతూనే ఉన్నారు. పుణెలో టిఎసిఎస్ కంపెనీలో మతమార్పిడికి ఎలాంటి కుట్రలు చేశారు చూశాం. ఇవన్నీ ఓ పద్దతి ప్రకారం జరుగుతున్నాయి. ఇలాంటి ముష్కరులకు మనదేశంలో ఉండే స్థానం లేకుండా చేయాలి. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఏదో రకంగా ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదులతో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడుతున్నారు. ఇకపోతే గతంలో ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్ లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండడం మంచిది. ఎవరు ఎలా ఉంటున్నారో గుర్తించాలి. వారి నయవంచక మాటలకు నమ్మి పోసపోవద్దు. ముఖ్యంగా ఎక్కడెక్క ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయిలో ప్రజజలు అప్రమతంగా ఉండాలి. కొత్తగా వస్తూ పోతున్న వారి కదలికలను గుర్తించాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా అధికారుల బాధ్యతలను భుజాన వేసుకోవాలి. దుర్ఘటనలు జరిగిన తరవాత చింతించే బదులు అనుమానంతో మన పనులు మొదలు పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకోకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండడం అలవర్చుకోవాలి. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉన్నవారు కూడా మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణాలు తీయడం ఓ లెక్క కాదని గతంలో రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థలు వేటాడుతూనే ఉన్నాయి. పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం వివిధ రూపాల్లో మనపై నిరంతరం దాడులకు పురమాయిస్తోంది. ఈ దేశంపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు మనదేశం ఏమయినా ఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, మెట్రో స్టేషన్లలో ప్రజలే అనుమానంతో పరిశీలన చేయాలి. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనమట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోగలం.

# దేవరకద్ర మండల రైతులకు ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జియంఆర్..




దేవరకద్ర ఆగస్టు 18 ప్రజావీక్షణం

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం దేవరకద్ర మున్సిపాలిటీ ఓ మండలం కు చెందిన రైతులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం 40 ట్రాన్స్ఫార్మర్లు మరియు ఏబీ స్విచ్ లు, వైర్లు, పోల్స్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే జియం ఆర్ మాట్లాడుతూ..రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం పనిచేస్తోంద నియన్న అన్నారు. ప్రస్తుతం వర్షాలు అంతంత మాత్రంగా నే ఉండటంతో పలుపురు రైతులు బోర్లపై ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్నారని, ఈ నేపథ్యంలో విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దేవరకద్ర నియోజక వర్గానికి సుమారు 800 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరగా ప్రభుత్వం వెంటనే స్పందించి 800 ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేసిందనియన్న పేర్కొన్నారు.ఇందులో భాగంగా దేవరకద్ర మండలానికి మొదటి విడతలో 40 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందజేస్తున్నామని, మరో పది రోజుల్లో మరో 60 ట్రాన్స్ఫార్మర్లను అందజేస్తామనియన్న తెలియ జేశారు.ట్రాన్స్ఫార్మర్ల పంపిణీకి సంబంధించి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కార్యక్రమాలు నిర్వహించి రైతులకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లను ఎప్పటికప్పుడు అందజేస్తామనియన్న పేర్కొన్నారు.ట్రాన్స్ఫార్మర్లతో పాటు వైర్లు, ఏబీ స్విచ్ లు, పోల్స్ తదితర అవసరమైన విద్యుత్ సామగ్రిని రైతుల కు అందిస్తున్నామనియన్న తెలిపారు .ప్రజాప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత దేవరకద్ర నియోజక వర్గంలో రైతుల అవసరాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా మని, ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు 13 సబ్‌స్టేషన్ లకు శంకుస్థాపన చేసామ ని, దానికి సంబంధించిన పనులు శరవేగంగా కొనసాగు తున్నాయ నియన్న తెలిపా రు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 500 ట్రాన్స్ఫార్మర్లను దేవరకద్ర నియోజక వర్గ రైతులకు అందజేశామ నియన్న గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారు లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభినవ వాల్మీకి మహాకవి తులసీదాస్

## -రామచరిత మానస్, హనుమాన్ చాలీసా కావ్యాలను రచించిన రామ భక్తుడు

## -నేడు ఆయన జయంతి




తులసీదాసును హిందూ ఆధ్యాత్మిక గురువుగా పిలుస్తారు. ఈ మహాకవి రామచరిత మానస్, హనుమాన్ చాలీసా సహా ఎన్నో కావ్యాలను రచించారు.ప్రకారం, ప్రతి సంవత్సరం శ్రావణ మాసం శుక్ల పక్షంలోని ఏడవ రోజున తులసీదాసు పుట్టినరోజు జరుపుకొంటారు. తులసీదాస్ గొప్ప కవి. రామచరిత మానస్‌ను సృష్టించిన ఘనత ఆయనది. మహాకవి తులసీదాస్ తన జీవితమంతా రామ భక్తుడిగానే గడిపాడు. రామచరితమానస్, దోహావళి, కవితావళి, గీతావళి, వినయ పీఠిక, జానకీ మంగళ్, రామలాల నహచూ, రామాజ్ఞ ప్రశ్న, పార్వతి మంగళ్, కృష్ణ గీతావళి, హనుమాన్ బాహుక, సంకట మోచనన వైరాగ్య సందీపిని, హనుమాన్ చాలీసా వంటి గొప్ప కావ్యాలను తులసీదాస్ రాశారు. ఈ కావ్యాలన్నీ ఆయనను గొప్ప కవిని చేశాయి. తులసీదాస్‌ను ఆధ్యాత్మిక గురువుగా కూడా పరిగణిస్తారు. తులసీదాసు తండ్రి ఆత్మారాముడు, తల్లి హులసీ. తులసీదాసు జన్మించినప్పుడు ఆయిదు సంవత్సరాల బాలుడిలా కనిపించాడట. తల్లితండ్రులు అతని విలక్షణ రూపానికి భయపడి తమ ఇంటి దాసి మునియాకు పెంచుకోవడానికి ఇచ్చారు. తరువాత కొద్దికాలానికి ఆతనిని పెంచుకొన్న మునియా దాసి కూడా చనిపోయింది. అపుడు బాబా నరహరిదాసు అనే సాధువు ఆ అనాథ బాలుడైన తులసీదాసుని పెంచి విద్య నేర్పారు. తరువాత శేష సనాతనుడనే శ్రేష్ఠుని దగ్గర తులసీదాసు వేద, వేదాంగాలు అభ్యసించాడు. తులసీదాసు అనాథ బాలుడైనా ఆతని రూప, గుణ, శీల, స్వభావ, విద్వత్తులకు ముగ్ధుడై ఒక కులీన బ్రాహ్మణుడతనికి తన కూతురునిచ్చి వివాహం చేశాడు. తన భార్య రత్నావళి అంటే తులసీదాసు ఎంతో ప్రేమ చూపించేవాడు.ఒకసారి తులసీదాసు ఇంట్లో లేనప్పుడు ఆయన భార్య రత్నావళి పుట్టింటికి వెళ్లింది. ఈ విషయం తెలియగానే తులసీదాసు ఆమెను కలుసుకునేందుకు బయలుదేరాడు. చిమ్మ చీకటి, దానికితోడు కుంభవృష్టి పడుతూవుంది. అటువంటి సమయంలో గంగానదిని దాటి భార్య ఇంటికి చేరుకొన్నాడు. అప్పుడు అతని భార్య రత్నావళి చేసిన హెచ్చరిక అతని జీవితాన్నే మార్చేసింది.అస్థిచర్మమయ దేహ మను తామేజైసీప్రీతి తైసి జో శ్రీరామమహ హోత వతౌభవభీ! నాథ! ఎముకలు, చర్మంతో కూడిన ఈ దేహంపై ఉన్నంత ప్రేమ ఆ శ్రీరాముని మీద ఉంటే భవభీతియే ఉండదు కదా! అన్న రత్నావళి మాటలే తులసీదాసుకు తారకమంత్రమయ్యాయి. భార్య మాటలతో పరివర్తన చెందిన తులసీదాసు విరాగిగా మారి శ్రీరామచంద్రుని భక్తిలో నిమగ్నుడయ్యాడు. కాశీ, అయోధ్య ఆయనకు నివాస స్థానాలయ్యాయి. జీవిత చరమదశలో ఆయన కాశీలోనే ఉన్నాడు. లోకకల్యాణ కరమైన 'రామచరితమానస్' మహాకావ్యాన్ని రాయడం తులసీదాసు అయోధ్యలోనే ప్రారంభించాడు. తరువాత కాశీలో ఉంటూ రెండున్నర సంవత్సరాలలో రామచరితమానస్ పూర్తి చేశాడు.తులసీదాసును వాల్మీకి అవతారమని అంటారు. భక్తిభావం, కావ్య రచన, తాదాత్మ్యత, భాష చూస్తే ఆయన అపర వాల్మీకి అనటానికి ఏ సందేహమూ లేదు. తులసీదాసు తన జీవిత కాలంలో సంస్కృతంతో పాటుగా హిందీలో 22 రచనలు చేశాడు. తులసీదాసు ఇతర రచనలల్లో దోహావళి, కవితావళి, గీతావళి, వినయ పీఠిక, జానకీ మంగళ్, రామలాల నహచూ, రామాజ్ఞ ప్రశ్న, పార్వతి మంగళ్, కృష్ణ గీతావళి, హనుమాన్ బాహుక, సంకట మోచనన వైరాగ్య సందీపిని, హనుమాన్ చాలీసా వంటివి ఉన్నాయి. అయితే రామచరితమానస్ ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా చేసింది.తులసీదాసు కేవలం రచనలకే పరిమితం కాకుండా, కొడిగడుతున్న హిందూ జ్వాలను భక్తి ఉద్యమం ద్వారా మళ్లీ ప్రజ్వరిల్లేట్లు చేసిన మహా భక్తుడు. ఆయన ఉత్తర భారతదేశమంతా పర్యటించి అఖాడాల స్థాపన ద్వారా యువతలో పోరాట పటిమను రేకెత్తించాడు. ఇప్పటికీ ఆ అఖాడాలు కొనసాగుతూ ఉండటం గమనార్హం. తులసీదాసు ఎన్నో ఆంజనేయ స్వామి ఆలయాలు స్థాపించాడు. వారణాసిలోని సంకటమోచన్ దేవాలయాన్ని ఆయనే కట్టించాడు. తనకు రాముని దర్శన భాగ్యం కల్పించిన హనుమంతునికి కృతజ్ఞతగా ఈ ఆలయాన్ని కట్టించాడని ప్రతీతి. తులసీదాసు పరమేశ్వరుడిని, ఆంజనేయ స్వామిని ప్రత్యక్షంగా చూసినట్లు చెబుతారు. రామచరిత మానస్ రచనలో తులసీదాసుకు అంజనేయ స్వామి చాలా సహాయం చేశాడని చెప్పుకొంటారు. తులసీదాసు విరచిత హనుమాన్ చాలీసా జగత్తు ప్రసిద్ధి చెందిన సాధనామంత్రం.

# క్లిక్.. క్లిక్.. నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

## -ఎన్నో భావాలను ఒక్క చిత్రంతో తెలిపే గొప్పదనం ఒక్క ఫొటోగ్రఫీకే దక్కుతుంది

ఎన్నో భావాలను ఒక్క చిత్రంతో తెలిపే గొప్పదనం ఒక్క ఫొటోగ్రఫీకే ఉంది. ఈ ఆధునిక కాలంలో మానవజీవితంతో ఫొటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉంది. ఫొటోగ్రఫీకి శతాబ్దాల చరిత్ర ఉంది. ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం ఆగస్టు 19 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. లూయిస్ డాగ్యురే అభివృద్ధి చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్‌లను ఏకం చేయడానికి మరింత మందిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19 న ప్రపంచ స్థాయిలో జరుపుకుంటారు. ఫోటోగ్రఫీ అనేది గ్రీకు పదం నుండి వచ్చింది. ఫొటో అంటే కాంతి, గ్రాఫీ అంటే తీసుకోవడం. ప్రపంచ ఫోటో దినోత్సవం, దీనిని 19 ఆగష్టు 1910న మొదటగా జరుపుకున్నారు. ఫోటోగ్రఫీ దినోత్సవం డాగ్యురే అనే శాస్త్రవేత్త ఆవిష్కరణ నుండి ఉద్భవించింది. ఫ్రెంచ్‌దేశానికి చెందిన లూయిస్ డాగ్యురే, జోసెఫ్ నైస్‌ఫోర్ నీప్స్ అభివృద్ధి చేసిన ఫోటోగ్రఫీ ప్రక్రియల గురించి 1839 జనవరి 9న ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ డాగ్యురో టైప్ ప్రాసెసింగ్ అధికారికంగా ప్రకటించింది. తర్వాత కొద్దినెలలకు 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫోటోగ్రఫీపై పేటెంట్ హక్కులను కొనుగోలు చేసి దానిని ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ఏటా ఆగస్టు 19ని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా జరుపుతున్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ 1991 నుంచి దేశంలో ప్రతియేటా ఆగస్టు 19న ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపడం ప్రారంభించింది. మనదేశంలో 1840లోనే ఫోటోగ్రఫీ కి సంబంధించిన ఆనవాళ్ళు ఉన్నాయి. మొట్ట మొదటిగా కలకత్తాలో కేలోటైపు మొదటి ఫోటోగ్రఫీ స్టూడియో స్థాపించారు. ఇదే భారతదేశంలో మొట్టమొదటి స్టూడియో. ఇప్పటికి 8 వొరంగిరోడ్డు కల కత్తాలో నిల్చి ఉన్నది.1854లో ఫొటో గ్రాఫిక్ సొసైటీ ఆఫ్ బాంబే స్థాపించబడింది. మనదేశంలో ఇది మొట్టమొదటి ఫోటోక్లబ్బు. ఆ తర్వాత ఇది ఫోటోగ్రఫీ సొసైటీ ఆఫ్ ఇండియాగా మార్పు చెందింది.

ప్రజావీక్షణం
దినపత్రిక

# రాజమండ్రిలో కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పరామర్శ..

## ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ..

రాజమండ్రి ఆగష్టు 18(ప్రజా వీక్షణం)

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం గోపాలపురం వైయస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావును ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం వైయస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ తెల్లం బాలరాజు రాజమండ్రిలోని ఆసుపత్రిలో ప్రత్యేకంగా పరామర్శించారు. అలాగే కొద్ది రోజుల క్రితం జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం రాజమండ్రిలోని ఓ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న తలారి వెంకట్రావును తెల్లం బాలరాజు నేరుగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు అందుతున్న వైద్య సేవల గురించి, ఆరోగ్య పరిస్థితి మెరుగవుతున్న తీరు గురించి వైద్యులను అడిగి వివరంగా తెలుసుకున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వెంకట్రావు మనోధైర్యంతో ఉండాలని, త్వరలోనే పూర్తిగా కోలుకుని పూర్వ వైభవంతో ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రమాద వార్త తెలిసినప్పటి నుంచి పార్టీ శ్రేణుల్లో ఆందోళన నెలకొందని, పార్టీ నాయకులంతా ఆయన వెంటే ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొని తలారి వెంకట్రావు శీఘ్రమేవ కోలుకోవాలని ఆకాంక్షించారు.





# బే ఆఫ్ బాపట్ల వెబ్‌సైట్ రూపకల్పనలో విశేష కృషి చేసిన ఇంటర్న్ చాందిని శ్రీ విన్నకోటకు ఏ ఐ డి ఓ ఘన సన్మానం

బాపట్ల : ఆగష్టు 18 ( ప్రజా వీక్షణం )

బాపట్ల: డి పీ డి పీ డి ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఏ ఐ డి ఓ సంస్థలో ఇంటర్న్‌గా పనిచేసిన కుమారి చాందిని శ్రీ విన్నకోటను బే ఆఫ్ బాపట్ల వెబ్‌సైట్ అభివృద్ధిలో ఆమె చేసిన విశేష కృషికి అభినందిస్తూ సంస్థ ఘనంగా సన్మానించింది. చాందిని శ్రీ విన్నకోట రూపొందించిన బే అఫ్ బాపట్ల వెబ్‌సైట్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె ప్రతిభను, సాంకేతిక నైపుణ్యాన్ని మరియు అంకితభావాన్ని అభినందిస్తూ ఏ ఐ డి ఓ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాందిని శ్రీ విన్నకోట మాట్లాడుతూ, ఏ ఐ డి ఓ సంస్థలో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించినందుకు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అందించిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం మరియు సహకారం తనకు ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు.



# గోదావరి జలాలతోనే కృష్ణా డెల్టా రైతుల రక్షణ!






## --- ఏలూరులో జలవనరుల శాఖ ఎస్.ఈ కార్యాలయం ఎదుట ఏపీ రైతు సంఘం ధర్నా

## --- ఎండిపోతున్న నారుమళ్లు.. ఆందోళనలో అన్నదాతలు

ఏలూరు ఆగష్టు 18(ప్రజా వీక్షణం)

కృష్ణా డెల్టా ఆయకట్టుకు తక్షణమే గోదావరి జలాలు అందించి, రైతులు సాగు చేసిన పంటలను కాపాడాలని, వరి పంట సాగుకు పూర్తి స్థాయి అవకాశం కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరులోని జలవనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్.ఈ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప పర్యవేక్షక ఇంజనీర్ పి.ధనుంజయులుకు రైతులు వినతి పత్రం అందజేసి, సాగునీరు అందించాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏలూరు జిల్లా పరిధిలోని పెదపాడు, ఏలూరు, దెందులూరు మండలాల కృష్ణా డెల్టా ఆయకట్టుకు గోదావరి జలాలు అందించే పూర్తి అవకాశం ఉందన్నారు. పోణంగి పుంత కాలువ ద్వారా ఏలూరు రూరల్ మండలంలోని 10 వేల ఎకరాల కృష్ణా డెల్టా ఆయకట్టుకు గోదావరి ప్రధాన కాలువ నుండి సాగునీరు అందించాలని కోరారు. గోదావరి ప్రధాన కాలువపై తూర్పు లాకుల వద్ద మోటార్లు పెట్టి నీరు తోడి కృష్ణా డెల్టాకు గతంలో వలె సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతులు వేసిన నారుమళ్లు ఎండిపోతున్నాయని, వరి నాట్లు వేసుకునే అవకాశం లేక, మరో పంట వేసే పరిస్థితి లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి కృష్ణా డెల్టా ఆయకట్టుకు సాగునీరు అందించే తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కొమ్మన సాంబశివరావు, తలారి జయరాజుతో పాటు పలువురు రైతులు మరియు కౌలు రైతులు పాల్గొన్నారు.

# ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు అందజేత

బాపట్ల : ఆగష్టు 18 ( ప్రజా వీక్షణం )

మంగళవారం బాపట్ల పట్టణంలో ని కుక్కలవారిపాలెం లోని ఎలిమెంటరీ పాఠశాలలో సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని ప్రతిభవంతులైన విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్,పెన్స్,పండ్లు అందచేసి మిగిలిన వారికి పెన్స్ అందచేశారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఉపాధ్యాయులతో, విద్యార్థులతో కలిసి ఘన నివాళి అర్పించారు. రజని అలాంటి దేశ భక్తులను తలచుకోవాలి మనం బాగా చదువుకోవాలి అన్నారు.



# ఏలూరు రూరల్ ఎస్ఐ సాహసం ..





## రష్యాలో మౌంట్ ఎలబ్రోస్ అధిరోహించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ సాధన !

ఏలూరు జిల్లా ఆగష్టు 18(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలీసు శాఖకు మరో అరుదైన గౌరవం దక్కింది. రష్యాలోని యూరప్ ఖండంలోకెల్లా అత్యున్నతమైన మౌంట్ ఎలబ్రోస్ (5,642 మీటర్లు) శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు ఏలూరు రూరల్ ఎస్.ఐ. వేముల వెంకటేశ్వరరావు. ఈ ఘనత సాధించి స్వదేశానికి తిరిగి వచ్చిన ఆయనను, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐ.పి.ఎస్. స్వయంగా అభినందించి ఘనంగా సత్కరించారు. 2012వ సంవత్సరంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఎంపికైన వేముల వెంకటేశ్వరరావు.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని అత్తిలి, నల్లజర్ల, పాలకోడేరు, భీమవరం వన్ టౌన్, గణపవరం, కలిదిండి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ.గా సేవలందిస్తున్న ఆయన.. పర్వతారోహణపై ఉన్న మక్కువతో తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి ట్రాన్సెంట్ అకాడమీ ఆఫ్ రాక్ క్లైంబింగ్ స్కూల్, లే-లడఖ్ లో ఇంటర్మీడియట్ ఎక్స్పెడిషన్ ట్రైనింగ్ మరియు డార్జిలింగ్ లోని హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్స్టిట్యూట్‌లో కఠినమైన శిక్షణను పూర్తి చేసుకున్నారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల స్ఫూర్తితో రష్యాలోని మౌంట్ ఎలబ్రోస్ పై ఎస్.ఐ. వెంకటేశ్వరరావు అద్భుతమైన సాహసానికి తెరతీశారు. గతంలో ఉన్న 78 మీటర్ల రికార్డును అధిగమించి, ఏకంగా 100 మీటర్ల భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శించి అక్కడ జాతీయ గీతం ఆలపించారు. ఈ వేదికపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ లోగోతో పాటు, రాష్ట్ర డి.జి.పి. మరియు ఏలూరు జిల్లా ఎస్పీ ఫోటోలను ప్రదర్శించడం ద్వారా రాష్ట్ర పోలీసు శాఖ కీర్తిని ప్రపంచ వేదికపై సగర్వంగా చాటారు. ఈ అపూర్వ ప్రదర్శన ద్వారా ఆయన 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్' లో స్థానం సంపాదించుకున్నారు. విదేశాల్లో దేశ ఖ్యాతిని, ఏపీ పోలీసు శాఖ గౌరవాన్ని ఇనుమడింపజేసి తిరిగి వచ్చిన ఎస్.ఐ. వేముల వెంకటేశ్వరరావు.. ఆగస్టు 18, 2026 నాడు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐ.పి.ఎస్. ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వై. ప్రసాద్ రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ.. ఉన్నత శిఖరాలను అధిరోహించిన మన ఎస్.ఐ. సాధించిన ఈ ఘనత ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలోని ప్రతి ఒక్కరికీ గర్వకారణం మరియు అత్యంత స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన




ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన మంచు పర్వతమైన ఎవరెస్టు శిఖరాన్ని కూడా అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్.ఐ. వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏలూరు జిల్లాలో అట్టహాసంగా "చుక్కల్ల వారి" వివాహ రిసెప్షన్ వేడుక...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శీలం వెంకటేశ్వర రావు !

వీరభద్రవరం ఆగష్టు 18(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా, టి. నర్సాపురం మండలం, వీరభద్రవరం గ్రామంలో నేడు అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహించిన చుక్కల్ల వారి రిసెప్షన్ ఆహ్వాన కార్యక్రమం సర్వత్రా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకకు విచ్చేసిన ప్రముఖుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ అపురూపమైన వివాహ రిసెప్షన్ వేడుకకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జగ్గంపేట నియోజకవర్గం పరిశీలకులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ అయిన శీలం వెంకటేశ్వరరావు – సుజాత దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారికి గ్రామస్థులు మరియు బంధుమిత్రులు ఘన స్వాగతం పలికారు. ఈ వేడుకలో నూతన జీవితంలోకి అడుగుపెడుతున్న సతీష్ మరియు అంజలి దంపతులను శీలం వెంకటేశ్వరరావు స్వయంగా కలిశారు. నూతన వధూవరులు ఇద్దరూ అన్ని కాలాల్లోనూ అన్యోన్యంగా ఉంటూ, నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సకల సౌభాగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులకు తమ అపూర్వ శుభాకాంక్షలు తెలియజేశారు.



## మునిసిపల్ టైగర్ వాక్" కార్యక్రమం ప్రారంభించిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం

**చిలకలూరిపేట : ఆగష్టు 18 ( ప్రజా వీక్షణం )**

మునిసిపల్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో నవతరం పార్టీ ఆధ్వర్యంలో రేపటి నుండి "మునిసిపల్ టైగర్ వాక్" అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం మంగళవారం చిలకలూరిపేట పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మద్దత్తు కొనసాగిస్తూనే మునిసిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం అవుతున్నామని తెలిపారు.మునిసిపల్ కార్పొరేషన్లు 17, మునిసిపాలిటీలు 82,నగర పంచాయతీలు 24 చోట్ల నవతరం పార్టీ అభ్యర్థులు మేయర్లు,చైర్మన్లుగా బరిలోకి దిగుతారని తెలిపారు.ఇప్పటికే అభ్యర్థులు ఎంపిక ప్రారంభం అయిందని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో సమస్యలు గుర్తించి పరిష్కారం కోసం కృషి చేసేందుకు"మునిసిపల్ టైగర్ వాక్"కార్యక్రమం నవతరం పార్టీ నుండి ప్రారంభించాం అని తెలిపారు.మీడియా సమావేశంలో చీరాల అసెంబ్లీ కన్వీనర్ దామర్ల ప్రకాష్ బాబు పాల్గొన్నారు.




# బాపట్లలో విగ్రహాల పునర్ ప్రతిష్టపై వివాదం

### శిలాఫలకాలపై పేర్ల తొలగింపుపై కూటమి శ్రేణుల అసంతృప్తి

**బాపట్ల : ఆగష్టు 18 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల పట్టణంలో విగ్రహాల పునర్ ప్రతిష్ట అంశం తీవ్ర వివాదాస్పదంగా మారింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రహదారుల విస్తరణ కారణంతో పలు విగ్రహాలను అధికారులు తొలగించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులతో చర్చించి అధికారులే తిరిగి విగ్రహాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ, తొలగించిన విగ్రహాలను తిరిగి ఏర్పాటు చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ చొరవ తీసుకుని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డికి వినతిపత్రాలు సమర్పించారు. దీంతో స్పందించిన యంత్రాంగం విగ్రహాల పునర్ ప్రతిష్ట పనులను ప్రారంభించింది. ఈ ప్రక్రియలో శిలాఫలకాలపై ఉన్న పేర్ల మార్పు,తొలగింపు అంశాలు వరుసగా వివాదాలకు దారితీస్తున్నాయి. గతంలో పొట్టి శ్రీరాములు విగ్రహ పునర్ ప్రతిష్ట సమయంలో శిలాఫలకంపై మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే గాదె వెంకటరెడ్డి పేర్ల మార్పుపై పెద్ద ఎత్తున రాద్ధాంతం జరిగింది. ఆ సమయంలో తాత్కాలికంగా ఒక ఫ్లెక్స్‌ను ఏర్పాటు చేసినప్పటికీ, ఆ పొరపాటును ఎవరూ సరిదిద్దలేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది.తాజాగా,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహ ఏర్పాటు సందర్భంగా మరో వివాదం రాజుకుంది. గతంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పేరుతో పాటు, అనాటి కౌన్సిలర్లు, టీడీపీ నాయకుల పేర్లను నూతన శిలాఫలకం నుంచి తొలగించడంపై



కూటమి శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.సొంత ప్రభుత్వంలోనే కూటమి నాయకుల పేర్లను శిలాఫలకాల నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారుల అలసత్వం, సమన్వయ లోపం ఇదే రీతిలో కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తీవ్ర పరిణామాలను ఎదుర్కో వాల్సి వస్తుందని పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు. స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన ఈ వివాదంపై స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఎలా స్పందిస్తారో, ఈ వివాదానికి ఎలా ముగింపు పలుకుతారో వేచి చూడాల్సి ఉంది.

## అమరావతి ఛాంపియన్షిప్ బ్యాట్మింటన్ పోటీలలో బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల జట్టు అద్భుత ప్రదర్శన

**బాపట్ల : ఆగష్టు 18 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో నిర్వహించిన అమరావతి ఛాంపియన్షిప్ బాడ్మింటన్ పోటీలలో బాపట్ల విమెన్స్ ఇంజనీరిగ్ కళాశాల టీం అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించింది. జట్టు క్రీడాకారులు సమన్వయంతో, క్రమశిక్షణతో మరియు పోటీతత్వ స్ఫూర్తితో ఆడి విజేతలుగా నిలిచారు.ఈ విజయంతో డి . భవ్య శ్రీ రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ (డబుల్స్) జట్టులో అర్హత సాధించి అమరావతి ఛాంపియన్‌షిప్ -- 2026 కు ఎంపికయ్యారు.ఈ ఛాంపియన్‌షిప్ తిరుపతిలో నిర్వహించబడనుంది.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ . సిహెచ్ . హిమ బిందు అధ్యాపకులు మరియు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం . సంయుక్త విజేతలైన క్రీడాకారులను అభినందించారు. అమరావతి ఛాంపియన్‌షిప్ -- 2026లో కూడా తమ ప్రతిభను ప్రదర్శించి విజయం సాధించాలని యాజమాన్యం ఆకాంక్షించింది.



# అశ్వారావుపేటలో వైభవంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ!

### హాజరైన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, హీరో సుమన్ గౌడ్, కౌన్సిలర్ డా. భూక్యా ఉదయ జ్యోతి

**అశ్వారావుపేట ఆగష్టు 18(ప్రజా వీక్షణం ప్రతినిధి ఎల్లే రవీంద్ర )**

తెలంగాణ వీరుడు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు అశ్వారావుపేట పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేయగా, ప్రముఖ సినీ హీరో సుమన్ గౌడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. వీరిద్దరూ కలిసి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని, అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం పాలకులను ఎదిరించి పోరాడిన గొప్ప ప్రజా యోధుడని కొనియాడారు. నాటి సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో



ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ సామాన్య ప్రజలను ఏకం చేసిన పాపన్న ధైర్యం, సాహసం నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేటలో ఈ విగ్రహ ఏర్పాటు భవిష్యత్ తరాలకు ఆయన చరిత్రను నిరంతరం గుర్తుచేసే గొప్ప స్మారక చిహ్నంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే స్థానిక కౌన్సిలర్ డాక్టర్.భూక్యా ఉదయ జ్యోతి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని పెంచడంలో సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమ చిరస్మరణీయమని అన్నారు. అలాంటి గొప్ప యోధుడి విగ్రహాన్ని అశ్వారావుపేటలో ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమని, నేటి తరాలు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, గౌడ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కాసాని పద్మ, చంద్రమోహన్, స్థానిక కౌన్సిలర్ డా. భూక్యా ఉదయ జ్యోతి, ప్రసాద్ , జుజ్జురపు శ్రీరామ్మూర్తి, మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ, మోటూరి మోహన్, వీరాజు, శివ, ఉమేష్, గోవింద్ గౌడ్, గాదెగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గౌడ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పాపన్న సేవలను స్మరించుకున్నారు. జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనే నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది.




## విద్యార్థులకు న్యాయమైన భోజనం విద్యను అందించాలి..

### డీఈఓ విజయ కుమారి..

**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా విక్షణం**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిఈఓ విజయకుమారి ఉపాధ్యాయులకు సూచించారు.. మంగళవారం దేవరకద్ర మండల పరిధిలోని కోయిల్ సాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ , ప్రైమరీ పాఠశాలను డీఈఓ అకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యవంతంగా ఉండాలని తెలిపారు. అనంతరం తరగతి గదులను సందర్శించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థులు కూడా చదువుపై శ్రద్ధ వహించి చదివే విధంగా ఉపాధ్యాయులు చర్యలు సిముల్తానేస్లీ. విద్యార్థులకు నాణ్యమైన విద్యని అందించె విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కూడా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బలరాం,ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి..





### జిల్లా విద్యాధికారిణి విజయ కుమారి..

**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా వీక్షణం**

దేవరకద్ర మండల పరిధిలోని కోయిల్ సాగర్ ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలను మంగళవారం మహబూబ్నగర్ జిల్లా విద్యాధికారిణి విజయ కుమారి, తనిఖీ నిర్వహించారు.ప్రాథమిక పాఠశాలలోని దాతల సహాయంతో నిర్మించిన సరస్వతీ విగ్రహానికి విద్యార్థులతో పాటు జిల్లా విద్యాధికారి, ఎంఈఓ బలరాం , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేశ్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిక,పూజలు నిర్వహిశీచారు. తనిఖీలలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని సూచించారు పాఠశాలలో నిర్వహించే యోగ కార్యక్రమాలు, మొక్కల పెంపకం ,బడితోటను , ప్రతి మొక్క విద్యార్థులచే సంరక్షించబ డుతున్న తీరును కొనియాడాడారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా సరైన ప్రణాళి క రూపొందించుకోవాలని సూచించారు. మండల విద్యాధికారి బలరాం మాట్లాడుతూ దేవరకద్ర మండలంలోని ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, మండలంలోని ఉపాధ్యాయుల సంఖ్యను వివరించారు . విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రమేష్ సర్ మాట్లాడుతూ బడిబాటలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తమ వంతు ప్రయత్నం చేశామని ఇక ముందు కూడా విద్యార్థుల్లో సంఖ్యను పెంచడానికి ప్రణాళికలు రూపొందించుకుంటామని తెలిపారు.జిల్లా విద్యాధికారి,తో పాటు మండల విద్యాధికారి బలరాం , కోయిలసాగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లిక, పంచాయతీ కార్యదర్శి శివ , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# జిల్లా పరిషత్ భూమి జోలికొస్తే కఠిన చర్యలు తప్పవు :..కలెక్టర్ హెచ్చరిక

జగ్గయ్యపేట, ఆగస్టు 18:(ప్రజా వీక్షణం)

కోదాడ రోడ్డు పుట్ట బజార్ సమీపంలోని సర్వే నంబర్ 164/2 పరిధిలోని విలువైన జిల్లా పరిషత్ భూమి అక్రమణల ఉదంతంపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో, జడ్పీ యంత్రాంగం రంగంలోకి దిగి ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసింది.రాత్రి సమయాల్లో ఈ ప్రభుత్వ భూమిలోకి అక్రమంగా మట్టిని తరలించడం, చదును చేయడం వంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు ప్రజా పరిష్కార వేదిక ద్వారా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో స్పందించిన కలెక్టర్, తక్షణ విచారణకు ఆదేశించడంతో అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలాన్ని పరిశీలించి హెచ్చరిక బోర్డులను ప్రదర్శించారు."జిల్లా పరిషత్‌కు చెందిన ఈ భూమిలో ఎవరైనా అనుమతులు లేకుండా ప్రవేశించడం, మట్టి డంప్ చేయడం, చదును చేయడం లేదా అక్రమ నిర్మాణాలకు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి" అని బోర్డుల ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ భూమి ఎవరి సొత్తు కాదని, దీనిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని అధికారులు తేల్చిచెప్పారు.అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడాన్ని స్థానిక ప్రజలు స్వాగతిస్తున్నప్పటికీ, కేవలం బోర్డులతో సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భవిష్యత్తులో అక్రమణలకు ఆస్కారం




లేకుండా సదరు భూమికి పక్కాగా హద్దులు నిర్ణయించాలని, రాత్రి వేళల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలను అమర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే ఈ భూమిలో అక్రమాలకు పాల్పడిన మాయలేడీలు, అక్రమార్కులు ఎవారనే కోణంలో అధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆటో యూనియన్..జేఏసీ. ఆధ్వర్యంలో

### మహబూబ్ నగర్ జిల్లా ఆటో కార్మికుల కరపత్రాలు పోస్టర్లు విడుదల..

దేవరకద్ర ఆగస్టు 18

తెలంగాణ రాష్ట్ర ఆటో మరియు యాప్ ఆధారిత జేఏసీ ఆదేశాల మేరకు. మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో ఆటో కార్మికుల ఉద్యమంలో భాగంగా జిల్లా మున్సిపాలిటీలో కొత్తగా నిర్మిస్తున్న భవనంలోలో మరియు ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో కరపత్రాలుపోస్టర్లు మంగళవారం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కే రాము. మహబూబ్ నగర్ జిల్లా జేఏసీ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొని, ఆటో మరియు యాప్ ఆధారిత కార్మికుల సమస్యలు.న్యాయమైన డిమాండ్లపై ఆటో మరియు యాప్ ఆధారిత కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమానికి సంబంధించిన అన్ని న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.ఈ నెల 23 తారీకు అర్ధరాత్రి నుంచి,24 తారీకు.వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు జిల్లా కేంద్రానికి తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అదేవిధంగా ఈ నెల 23వ తేదీ అర్ధరాత్రి నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని మహబూబ్ నగర్ జిల్లా .లోని ప్రతి ఆటో డ్రైవర్‌కు పిలుపునిచ్చారు. ఆటో కార్మికుల జీవనోపాధిని కాపాడాలి. ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.



# బ్యాంకులకు వచ్చిన రుణ దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### బ్యాంకులు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసుకుని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

### :జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి., ఐ.ఏ.ఎస్.

బాపట్ల : ఆగస్టు 18 ( ప్రజా వీక్షణం )

వ్యవసాయం, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, స్వయం సహాయక సంఘాలు, విద్య, గృహ నిర్మాణం తదితర రంగాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు సకాలంలో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి., పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ కాన్ఫరెన్స్ హాల్‌లో జూన్ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరం 2026--27కు సంబంధించి నిర్వహించిన ఐజజ -- జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం మరియు ఐూ=జ -- జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో బ్యాంకుల పనితీరు, రుణాల మంజూరు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ బ్యాంక్ అధికారులతోను మరియు వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, స్వయం సహాయక సంఘాలు, విద్య, గృహ నిర్మాణం తదితర రంగాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు సకాలంలో మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.2026--27 ఆర్థిక సంవత్సరానికి బాపట్ల జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో రూ.15,759.34 కోట్ల రుణాల పంపిణీకి లక్ష్యం నిర్దేశించినట్లు అధికారులు వివరించారు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.10,992.17 కోట్లు, ఎంఎస్ఎం ఈ రంగానికి రూ.1,308 .51 కోట్లు, మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.12,691.78 కోట్లు లక్ష్యంగా నిర్ణయించారు. బ్యాంకులకు వచ్చిన రుణ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా లబ్ధిదారులకు అందాల్సిన బ్యాంకింగ్ సేవలు సులభతరంగా ఉండేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, యువతకు అందించే రుణ సౌకర్యాలపై బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు .జిల్లాలో ఆర్థికకార్యకలాపాలను ప్రోత్సహించేందుకు బ్యాంకులు మరింత చురుకైన పాత్ర పోషించాలని, అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయాలు అందించడం ద్వారా స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాల కల్పనకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో 2026--27 వార్షిక రుణ ప్రణాళిక, వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, ప్రాధాన్యతా రంగాలకు రుణాల పంపిణీ, పీఎంజేడీవై, పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై, ఏపీవై వంటి సామాజిక భద్రత పథకాల అమలు, గృహ నిర్మాణ రుణాలు, రుణాల రికవరీ, ఎన్‌పీఏల తగ్గింపు, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ మోసాల నివారణ తదితర అంశాలపై సమీక్షించారు.బ్యాంకింగ్ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లా స్థాయిలో బ్యాంకులు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంచేసుకుని, జిల్లాలో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తృతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని నిర్దేశించిన లక్ష్యాలను సకాలం లో సాధించాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించాలని, రైతులు, స్వయం సహాయక సంఘాలు, సూక్ష్మ పరిశ్రమలు, ఎఫ్‌పీఓలకు రుణ సదుపాయాలను పెంచాలని సమావేశంలో సూచించారు.అలాగే రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్‌పీఏలను తగ్గించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని



బ్యాంకర్లను ఆదేశించారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా జన సురక్ష బీమా పథకం ద్వారా మృతి చెందిన ముగ్గురికి రెండు వేలు చొప్పున చెక్కును జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకృష్ణ,రీజినల్ హెడ్ యు బీ ఐ డి.లక్ష్మీనారాయణ, ఆర్ బి ఐ యల్ డి ఓ.ఎల్లమంద, నాబార్డు డి డి యం.రవి కుమార్, డిఆర్డీఏ,మేప్మా పి డి లు, బి.సింగయ్య, ఆనంద సత్యపాల్,జి యం. డి ఐ సి,కె.రామకృష్ణ, ఉద్యన శాఖ డి డి ఖలీమ్,పశు సంవర్ధ శాఖ, జెడి వేణుగోపాల్,వివిధ బ్యాంకుల అధికారులు,జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయ అవగాహన కార్యక్రమం..

దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా విక్షణం

మహబూబ్‌నగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ డిల్సా ఆధ్వర్యంలో దేవరకద్ర మండలంలోని రైతువేదికలో మంగళవారం వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలు, వాటి పరిధి మరియు ప్రయోజనాలపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఇందిరా పాల్గొని రైతులకు వ్యవసాయానికి సంబంధించిన చట్టాలు, రైతుల హక్కులు మరియు అందుబాటులో ఉన్న న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. రైతులు తమకు ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం డిల్సా ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. దేవరకద్ర మండల వ్యవసాయ అధికారి రాజేందర్ అగర్వాల్, ఎంపీడీఓ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారులు ప్రణీత శివ కుమార్, హరీష్ ( ఏవో ), పారా లీగల్ వాలంటీర్లు (ప్లవీఎస్ ) మరియు రైతులు పాల్గొన్నారు. రైతులకు చట్టపరమైన అవగాహన కల్పించడం, వారి హక్కులను పరిరక్షించడం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా చేయడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించారు.







## పెన్షన్ కోసం వయోవృద్ధుల ఎదురుచూపు

హైదరాబాద్,ఆగస్ట్18( ప్రజావిక్షణం ):

రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు నూతన చేయూత పింఛన్ల మంజూరుకు కసరత్తు ప్రారంభించి, అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టింది. అయితే ఈ నిర్ణయం ఏళ్ల తరబడి పింఛన్ల కోసం నిరీక్షిస్తున్న వేలాదిమంది వయోవృద్ధులకు తీవ్ర నిరాశనే మిగిల్చింది. ప్రస్తుతం ఏడు రకాల పింఛన్లకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తుండగా, వృద్ధాప్య పింఛన్లను ఈ జాబితాలో చేర్చకపోవడం తో వృద్ధుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గతంలో వృద్ధాప్య పింఛను వయోపరిమితిని తగ్గించినప్పటికీ అనేక మంది అర్హులకు అవకాశం దక్కలేదు. ఆన్‌లైన ఐడీలు ఓపెన్ కాకపోవడంతో వేలాది మంది అర్హులైన వృద్ధులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. ప్రభుత్వం మారిన తర్వాతైనా తమకు అవకాశం వస్తుందని భావించిన వయోవృద్ధులకు ప్రస్తుతం మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వకపోవడంతో వారు ఇప్పటికీ ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మొదటి విడతగా ఏడు కేటగిరీల వారికి మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, పైలేరియా, తలసేమియా, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు మాత్రమే ప్రాధాన్యం కల్పించారు. కొత్త పింఛన్ల దరఖాస్తుకు రకరకాల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి చేయడంతో జిల్లాల్లోని తహసీల్ కార్యాలయాలు, మీసేవా కేంద్రాల వద్ద రద్దీ నెలకొంది. వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి దివ్యాంగుల పింఛను రూ.4016, వితంతు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ.2016 ప్రతినెలా అందిస్తున్నారు. వృద్ధాప్య పింఛన్ల దరఖాస్తులకు అవకాశం కల్పించకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిర్వహించిన ప్రజాపాలన, మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినప్పటికీ ఆ దరఖాస్తుదారులకు నేరుగా పింఛన్ ఇస్తారా లేక మళ్లీ కొత్తగా అప్లై చేసుకోవాలా?

# బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లిలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు......

### విభిన్న ప్రతిభావంతులు,ట్రాన్స్ జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి

అమరావతి : ఆగష్టు 18 ( ప్రజా వీక్షణం )

రాష్ట్రంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల ఉన్నత విద్య కోసం బాపట్ల జిల్లా బాపట్ల మండలం వెదుళ్ళపల్లిలో ప్రత్యేకంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు విభిన్న ప్రతిభావంతులు,ట్రా న్స్‌జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ (ఎఫ్.ఎ.సి.) ఎం. వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు,శిశువులు,విభి న్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ (ప్రోగ్రామ్-II) జి.ఓ.ఎ ం.ఎస్. నం. 16, తేది: 31.07.2026 ద్వారా నూతన కళాశాల ఏర్పాటుకు అనుమతి లభించిందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటిం చిన ప్రతిష్టాత్మక "ఇంద్రధనుస్సు -- దివ్యాంగుల సమగ్ర అభివృద్ధి కార్యక్రమం" కింద ఈ కళాశాల ఏర్పాటవుతోందని వెల్లడించారు. ?ప్రస్తుత 2026--27 విద్యా సంవత్సరం నుండే ఈ కళాశాలలో తరగతులు ప్రారంభమవుతాయని, ఇందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏఐ ) సర్టిఫికేషన్ కోర్సుతో కూడిన బి.కాం. (కంప్యూటర్ అప్లికేషన్స్ ప్రధాన సబ్జెక్టుగా) కోర్సును అందిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సుకు గాను మొత్తం 30 సీట్లు మంజూరయ్యాయని, అర్హత కలిగిన వినికిడి లోపం ఉన్న విద్యార్థినీ విద్యార్థుల నుండి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. మారుతున్న సాంకేతిక విప్లవానికి అనుగుణంగా వినికిడి లోపం ఉన్న విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి,సాంకేతిక నైపుణ్యా లను పెంపొందించుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఈ సదవకా శాన్ని అర్హులైన విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తులు,ఇతర వివరాల కు బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లిలోని ప్రభుత్వ వినికిడి లోపం ఉన్న విద్యార్థుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించవచ్చని లేదా 90000 13633, 99483 72899 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

# రైతులకు సాగునీరు అందిస్తాం..

## నీటి విడుదలకై అధికారులతో సమావేశం..

### ఎమ్మెల్యే జిఎంఆర్..

దేవరకద్ర ఆగస్టు 18 ప్రజావిక్షణం



కోయిల్ సా గర్ ద్వారా రైతులకు సాగునీరు అందించి తీరుతామని నీటిని కూడా విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం కోయిల్ సాగర్ ఆయకట్టుకు నీటి విడుదలపై ఇరిగేషన్ అధికారులు, రైతులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ఇరిగేషన్ అధికారులతో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయకట్టు పరిస్థితులు, రిజర్వాయర్‌లోని నీటి లభ్యత, చెరువుల నింపుదల, భూగర్భ జలాల రీచార్జ్ తదితర అంశాలపై అధికారులతో, రైతులతో చర్చించారు .కోయిల్ సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 0.9 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఇందులో తాగునీటి అవసరాల కోసం 0.6 టీఎంసీల నీటిని కేటాయించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులను నింపడంతో పాటు బోర్లు రీచార్జ్ అయ్యేలా మొదటి విడతగా (రేపు ఉదయం 9-00 గంటలకు) ఏడు రోజుల పాటు కాలువల ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సాధారణంగా కాలువలకు నీటిని విడుదల చేయాలంటే రిజర్వాయర్‌లో కనీసం 1.5 టీఎంసీల నీరు ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని బోర్ల రీఛార్జ్, చెరువుల నింపుదలకు నీటిని విడుదల చేస్తున్నామని ఆయన తెలియజేశారు. నీళ్లు వస్తున్నాయనే ఉద్దేశంతో రైతులు కొత్తగా తుకాలు వేయవద్దని విజ్ఞప్తి చేశారు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆరుతడి పంటల వైపే రైతులు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే జిఎంఆర్ రైతులకు సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి రెండు మోటార్ల ద్వారా కోయిల్ సాగర్‌కు నీటిని తరలిస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల తర్వాత రిజర్వాయర్‌లో నీటి మట్టం ఎంతమేర పెరిగిందో పరిశీలించి, అందుబాటులో ఉన్న నీటి ఆధారంగా సాధ్యమైనంత మేర రైతులకు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# రాజమహేంద్రవరంలో తీవ్ర విషాదం..

# కోచ్ రాక్షసత్వానికి ఏఈ కుటుంబం బలి!

### గోదావరిలోకి దూకిన ఏఈ కుటుంబం.. 20 నిమిషాలు ఈది ప్రాణాలు దక్కించుకున్న పదేళ్ల బాలుడు!

రాజమహేంద్రవరం ఆగస్టు 18(ప్రజా వీక్షణం)

క్రీడల్లో తమ చిన్నారికి శిక్షణనిచ్చి ఉన్నత స్థాయికి చేరుస్తాడని నమ్మిన ఒక శిక్షకుడే ఆ కుటుంబానికి తీరని శాపమయ్యాడు. షూటింగ్ కోచ్ పాల్పడిన తీవ్ర వేధింపులు, బెదిరింపులు, ఆర్థిక దోపిడీని భరించలేక పంచాయతీరాజ్ శాఖకు చెందిన అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) కుటుంబం మొత్తం గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు యత్నించిన హృదయ విదారక ఘటన రాజమహేంద్రవరంలో తీవ్ర కలకలం రేపింది. ఈ దుర్ఘటనలో ఇంజినీర్ మృతి చెందగా, ఆయన భార్య, కుమార్తె గల్లంతయ్యారు. పదేళ్ల మనుమడు తన ధైర్యసాహసాలతో ఈదుకుంటూ ప్రాణాలతో బయట పడ్డాడు. కాకినాడ అశోకానగర్‌కు చెందిన తిల్లపూడి నూకరాజు (61) పిఠాపురం మండలంలో పంచాయతీరాజ్ విభాగంలో ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు. మరో కొద్ది నెలల్లో, అంటే వచ్చే జనవరిలో ఆయన ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. కొన్నేళ్ల క్రితం వీరి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఈ ఏడాది జులై 2న కుమార్తె కోవూరి సౌజన్య (38) భర్త కూడా మరణించారు. అప్పటి నుంచి సౌజన్య తన కుమారుడు రియాన్స్ కార్తికేయరెడ్డి (10)తో కలిసి తల్లిదండ్రుల వద్దే ఉంటోంది. ఈ క్రమంలో కాకినాడలో ప్రో రైఫిల్ షూటింగ్ అకాడమీ నిర్వహిస్తున్న షేక్ సాధిక్ ఖాన్ అనే కోచ్‌తో వారికి పరిచయం ఏర్పడింది. భర్తను కోల్పోయిన సౌజన్యకు అండగా ఉంటానని నమ్మబలికిన సాధిక్, కాలక్రమేణా తీవ్ర వేధింపులకు దిగాడు. కుటుంబ సభ్యులను చంపేస్తానని బెదిరిస్తూ వారి బంగారం, విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలు, లాకర్ల తాళాలను తన గుప్పిట్లోకి తీసుకున్నాడు. నిత్యం సౌజన్యపై భౌతిక దాడులకు పాల్పడుతూ చిత్ర హింసలు పెట్టేవాడు. సాధిక్ పెడుతున్న నరకయాతనను భరించలేక నూకరాజు కుటుంబం తీవ్ర నిర్ణయం తీసుకుంది. ఆదివారం రాత్రి నూకరాజు తన భార్య మీనా (58), కుమార్తె సౌజన్య, మనుమడు కార్తికేయతో కలిసి కారులో కాకినాడ నుంచి బయలుదేరి రాజమహేంద్రవరం, కొవ్వూరు చేరుకున్నారు. అక్కడ డ్రైవర్‌కు డబ్బులిచ్చి వెనక్కి పంపించేసి, సౌజన్య స్వయంగా కారు నడుపుతూ అర్ధరాత్రి రాజమహేంద్రవరం రోడ్డు కం రైలు వంతెనపైకి చేరుకున్నారు. కారును వంతెనపై ఆపి నలుగురూ ఒకరి చేయి ఒకరు పట్టుకుని గోదావరి నదిలోకి దూకేశారు. తల్లి చేయి పట్టుకుని దూకిన పదేళ్ల బాలుడు కార్తికేయ, నీటిలో పడగానే తేరుకుని ధైర్యం ప్రదర్శించాడు. చిన్నతనంలో నేర్చుకున్న



ఈత నైపుణ్యంతో దాదాపు 20 నిమిషాల పాటు నదిలో ఈదుతూ 'హెల్ప్.. హెల్ప్' అంటూ కేకలు వేశాడు. సమీపంలోని మత్స్యకారులు బాలుడి అరుపులు విని పడవలో వెళ్లి అతడిని ఒడ్డుకు చేర్చడంతో ప్రాణాలు దక్కాయి. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా, సోమవారం సాయంత్రం డోబీఘాట్ వద్ద ఏఈ నూకరాజు మృతదేహం లభ్యమైంది. గల్లంతైన మీనా, సౌజన్యల కోసం గాలింపు కొనసాగుతోంది. ఆత్మహత్యకు ముందు నూకరాజు జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఉద్దేశించి వాట్సప్‌లో ఒక లేఖను రాసి సహోద్యోగులకు పంపారు. "సాధిక్ ఖాన్ మా మనవడిని, మమ్మల్ని చంపేస్తామని బెదిరించి సర్వస్వం లాక్కున్నాడు. పరువుగా బతికిన మమ్మల్ని తీవ్రంగా హింసించాడు" అని లేఖలో ఆవేదన వ్యక్తం చేస్తూ అతడిని కఠినంగా శిక్షించాలని కోరారు. కాగా, గతంలో కూడా సాధిక్ ఓ పాఠశాలలో విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించి ఉద్యోగం కోల్పోయిన చరిత్ర ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల ఎస్పీలతో మాట్లాడి సమగ్ర విచారణ జరపాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలు ఎదురైనప్పుడు చట్టపరమైన సహాయం పొందాలని, ప్రాణాలు తీసుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరారీలో ఉన్న సాధిక్ ఖాన్‌ను పట్టుకునేందుకు పోలీసులు 10 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

# కార్మికోద్యమానికి తీరని లోటు.. ఎఐటియుసి నేత సిద్ధన జగన్నాథం కన్నుమూత

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా వీక్షణం)

ప్రాంతీయ రైస్, ఆయిల్, డాల్ అండ్ ఫ్లోర్ మిల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి , ఎఐటియుసి సీనియర్ నేత సిద్దన జగన్నాథం (85) సోమవారం రాత్రి వృద్ధాప్య సమస్యలతో కాలం చేశారు. 1950 వ దశకంలో సామర్లకోట నుంచి బతుకు తెరువు కోసం తాడేపల్లిగూడెం వచ్చిన సిద్దన జగన్నాథం స్థానిక కడకట్ల రైస్ మిల్లులో సుదీర్ఘకాలం జట్టు మేస్త్రీగా పనిచేశారు. ఎఐటియుసి కార్మికనేత అమరజీవి కామ్రేడ్ ఎం.వి. ఎన్.కపర్ది సారథ్యంలో తాడేపల్లిగూడెంలో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ స్థాపించిన నాటి నుంచి జగన్నాథం యూనియన్ సహాయ కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా, అధ్యక్షునిగా కార్మికులకు విశేష సేవలు అందించారు. భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యునిగా చేరారు. పట్టణ సమితి సభ్యునిగా ఉన్నారు. కామ్రేడ్ కపర్ది ఆధ్వర్యంలో విమానాశ్రయ భూముల్లో విమలా నగర్ ఏర్పడినపుడు అక్కడే గృహం నిర్మించుకున్న జగన్నాథం జీవితాంతం కార్మికోద్యమానికి, కమ్యూనిస్టు పార్టీకి అండగా ఉన్నారు.



పార్టీ, కార్మికోద్యమలలో అమరజీవులు కామ్రేడ్ ఇందుకూరి సుబ్బరాజు, కామ్రేడ్ దూసనపూడి విరాటరాజు, కామ్రేడ్ శ్రీపతి, కామ్రేడ్ సుందర అప్పారావు వంటి నేతలతో కలిసి పలు ఉద్యమాలలో పని చేశారు. పని నుంచి విరమించుకున్న తర్వాత ఎఐటియుసి ఏరియా సమితికి చాలా సంవత్సరాల పాటు వేతనం లేకుండా పూర్తి కాలపు కార్యకర్తగా సేవలు అందించారు. కార్మిక సమస్యలపై మిల్లు యజమానులతో, రైస్ మిలర్స్ అసోసియేషన్ పెద్దలతో, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతలతో జరిగిన చర్చలు, సంప్రదింపుల్లో జగన్నాథం కీలక పాత్ర పోషించేవారు. కార్మిక వివాదాల పరిష్కారంలో ఓపికతో, సహనంతో జగన్నాథం చేసిన కృషి ఫలితాలు ఇస్తూ ఉండేది. గత కొన్నేళ్లుగా వృద్ధాప్యం కారణంగా ఇంటివద్దనే ఉంటున్నారు. ఆయన సతీమణి గతేడాది కన్ను మూశారు. ఆయనకు నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు, మనుమలు, మనుమరాళ్ళు ఉన్నారు. ఆయన కుమారులు కూడా ఎఐటియుసితో అనుబంధం కలిగి ఉండేవారు. జగన్నాథం మృతి సమాచారం తెలిసి ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ , ఎఐటియుసి ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు స్థానిక విమలా నగర్ లోని జగన్నాథం ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. జగన్నాథం మృతితో ఎఐటియుసి ఒక మంచి నాయకుని కోల్పోయిందని వారు విచారం వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# డిగ్రీ విద్యార్థులకు నూతన భవనాన్ని నిర్మించాలి ...

### బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా..

దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా విక్షణం

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి నాయకుడు రంజిత్ ఆధ్వర్యంలో, మంగళవారం జూనియర్ కాలేజ్ మరియు డిగ్రీ కాలేజ్ విద్యార్థుల సమక్షంలో మెంబర్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు సమస్యలను విద్యార్థులు ప్రస్తావించారు, జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్ ని నియమించాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ఐ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం రాజు,మరియు రమేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతోనే సమాజంలో మానవతా విలువలు పెంపొందుతాయి: గడ్డమణుగు రవికుమార్

### జనసేన జిల్లా కార్యదర్శి, ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు ఉద్ఘాటన

### ఐఎస్ జగన్నాధపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి పుణ్యక్షేత్రంలో ఘనంగా ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు

ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి ఆగస్టు 18:ప్రజా వీక్షణం

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకుంటే సమాజంలో ప్రశాంతత, సోదరభావం, మానవతా విలువలు మరింత పెంపొందుతాయని జనసేన జిల్లా కార్యదర్శి, ద్వారకాతిరుమల శ్రీ చిన్న వెంకన్న దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు గడ్డమణుగు రవికుమార్ అన్నారు. మంగళవారం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురంలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహించిన సుదర్శన నృసింహ, ధన్వంతరి, గరుడ, ఆంజనేయ, సుబ్రహ్మణ్య హోమాల్లో గడ్డమణుగు రవికుమార్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం మూలవిరాట్ స్వామివారికి విశేష పంచామృత అభిషేకం, పంచహారతులు, నీరాజనం, మంత్రపుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి మాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి మహర్దశ పట్టుకుందని అన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఘాట్ రహదారి పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు. భవిష్యత్‌లో ఈ క్షేత్రం మరింత అభివృద్ధి చెంది ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రతి కార్మికుడికి అవసరాల ఆధారిత కనీస వేతనం 39, 373 రూపాయలు ఇవ్వాలి..

### టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు..

దేవరకద్ర, ఆగస్టు 18 ప్రజా విక్షణం

ప్రతి కార్మికుడికి అవసరాల ఆధారిత నిర్దేశించిన కనీస వేతనం 39, 373 రూపాయలు చట్టబద్ధంగా అందేలా చర్యలు తీసుకోవాలని టియుసిఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు అన్నారు. మంగళవారం రైస్ మిల్లు వద్ద ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాల సమస్య దేశంలోని ప్రతి కార్మికుడిని ప్రభావితం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నోటిపై చేసిన చట్టబద్ధమైన కనీస వేతనాలు కార్మికులు, వారి కుటుంబాల వాస్తవిక అవసరాలపై ఆధారపడి లేవు. అవి శాస్త్రీయంగా నిర్ణయించిన అవసరాల ఆధారిత కనీస వేతనం కంటే చాలా తక్కువగా ఉన్నాయి. వాస్తవంగా ఇవి పేద వేతనాలు లక్షలాది మంది కార్మికులను వారి కుటుంబాల గౌరవప్రదమైన జీవన ప్రమాణాల కంటే తక్కువగా జీవించేలా చేస్తున్నాయి. చట్టబద్ధమైన కనీస వేతనం అనేది నిజమైన అవసరాల ఆధారిత కనీస వేతనంగా ఉండాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా డిమాండ్ చేస్తున్నది అన్నారు. చట్టబద్ధమైన కనీస వేతనం అనేది అవసరాల ఆధారిత కనీస వేతనంగా ఉండాలి కానీ, ఇది పేదరిక వేతనం లేదా కేవలం మనుగడ సాగించడానికి ఇచ్చే వేతనం కాకూడదని భావిస్తున్నారు. కార్మికుడు కుటుంబం ఆరోగ్యం పని సామర్థ్యం నైపుణ్యం గౌరవానికి సరిపడేలా కాపాడుకోవాల్సిందిగా ఉండాలన్నారు. ఈ డిమాండ్ ను ప్రతి ఫ్యాక్టరీ సమస్త పని ప్రదేశంలోని కార్మికులు నినాదించాలి. దానికై ఉద్యమించాలన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 20న దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనలో కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని జిల్లా కార్యదర్శి సాంబశివుడు కోరారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# చిన్న ప్లాట్... భారీ భవనం... నిబంధనలకు తూట్లు..!




కుత్బుల్లాపూర్ ఆగస్టు 18: (ప్రజా వీక్షణం)

## దేవేందర్ నగర్‌లో విచ్చలవిడిగా నిర్మాణాలు.. పట్టణ ప్రణాళికకు తూట్లు..! నిబంధనల అమలుపై స్థానికుల ఆందోళన.. సమగ్ర తనిఖీలకు డిమాండ్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్, మమతాదేవిపురం డివిజన్–277 పరిధిలోని దేవేందర్ నగర్‌లో వేగంగా పెరుగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. చిన్న విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో భారీ భవనాలు నిర్మిస్తుండటంతో పట్టణ ప్రణాళిక నిబంధనల అమలుపై స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు, భవన భద్రత, పట్టణ ప్రణాళిక నిబంధనల అమలుపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు.

### చిన్న ప్లాట్లు.. భారీ భవనాలు

దేవేందర్ నగర్, రవి నారాయణరెడ్డి నగర్, ఫేజ్–1, ఫేజ్–2, నరసింహ బస్తీ, పోచమ్మ బస్తీ ప్రాంతాల్లో 60 నుంచి 80 గజాల ప్లాట్లలోనూ భారీ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అనుమతించిన అంతస్తుల కంటే అధికంగా నిర్మాణాలు జరుగుతున్నాయా అనే అంశంపై అధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు.

### సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణాలా..?

పట్టణ ప్రణాళిక నిబంధనల ప్రకారం ప్రతి భవనానికి చుట్టూ నిర్దిష్ట ఖాళీ స్థలం (సెట్‌బ్యాక్) ఉండాలి. అయితే కొన్ని నిర్మాణాల్లో ఆ నిబంధనలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల గాలి, వెలుతురు రాకపోవడంతో పాటు భవిష్యత్‌లో రక్షణ చర్యలకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.
భారీ అంతస్తుల భవనాల్లో నివసించే కుటుంబాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడంతో వాహనాలను రోడ్లపైనే నిలిపివేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

### భూగర్భ జలాలపై ఒత్తిడి

చిన్న స్థలాల్లో ఎక్కువ కుటుంబాలు నివసించేలా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం వల్ల నీటి అవసరం పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఫలితంగా కొత్త బోర్లు తవ్వడం, భూగర్భ జలాలపై ఆధారపడటం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆరోపణ

అధిక జనసాంద్రత కారణంగా మురుగునీటి పరిమాణం పెరిగి, పాట్ డ్రైనేజీ వ్యవస్థపై మించిపోతుందని స్థానికులు చెబుతున్నారు. వార్డుల్లో డ్రైనేజీ పొంగిపొర్లడం, దుర్వాసన, దోమల సమస్యలు ఎదురవుతున్నాయని ఆరోపిస్తున్నారు. నిర్మాణాల మధ్య తగినంత ఖాళీ లేకపోవడం, ఇరుకైన రహదారులు ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు లేదా అంబులెన్సులు వెళ్లడం కష్టమవుతుందని పేర్కొంటున్నారు. భవన నిర్మాణ నిబంధనలను కచ్చితంగా అమలు చేసి ప్రజలకు



ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

### నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

అనుమతులకు సంబంధించి స్పష్టత లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్లయితే వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దేవేందర్ నగర్‌లోని అన్ని బహుళ అంతస్తుల భవనాలపై ప్రత్యేక సర్వే నిర్వహించాలని, అనుమతులు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, రహదారి వెడల్పు, నీటి సరఫరా వంటి అంశాలను పరిశీలించాలని కోరుతున్నారు.

### డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది

అధిక జనసాంద్రత కారణంగా మురుగునీటి పరిమాణం పెరిగి, పాట్ డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యాన్ని మించిపోతుందని స్థానికులు చెబుతున్నారు. వార్డుల్లో డ్రైనేజీ పొంగిపొర్లడం, దుర్వాసన, దోమల సమస్యలు ఎక్కువవుతున్నాయని పేర్కొంటున్నారు. నిర్మాణాల మధ్య తగినంత ఖాళీ లేకపోవడం, ఇరుకైన రహదారులు ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు లేదా అంబులెన్సులు వెళ్లడం కష్టమవుతోందని అంటున్నారు. నిర్మాణాల మధ్య తగినంత ఖాళీ లేకపోవడం, ఇరుకైన రహదారులు ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### నోటీసులతో పరిమితమా.. చర్యలు.. శూన్యం?

స్థానికుల కథనం ప్రకారం, ఫిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ, వాటి తర్వాత నిర్మాణాలపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నట్లయితే వాటిని నిలిపివేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
దేవేందర్ నగర్‌లో జరుగుతున్న నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణాలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశంపై పారదర్శక విచారణ జరిపి, అనుమతుల మేరకు నిర్మాణాలు చేపట్టని పక్షంలో తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# భక్తితో హోమాలు..

దేవరకద్ర,ఆగస్టు 18 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా రెండవ రోజు ఆయన మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు వేద మంత్రాల తో హోమ కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు కన్నయ్య శెట్టి తెలిపారు. ఈ హోమ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.




# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు.. సామాజిక న్యాయంలో చారిత్రక ముందడుగు

-- బీసీల రాజకీయ సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

-- హర్షం వ్యక్తం చేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల : ఆగస్టు 18 ( ప్రజా వీక్షణం )



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత దిశగా ఒక చారిత్రక అడుగని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఈ నిర్ణయంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తూ, వారికి రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, మున్సిపాలిటీల్లో 33 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుతో ప్రజాస్వామ్య పాలనలో బీసీల భాగస్వామ్యం మరింత పెరగనుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే బీసీల సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. అన్న ఎన్టీఆర్ నాయకత్వంలో బీసీలకు రాజకీయ అధికారంలో సముచిత స్థానం లభించిందని, ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు బీసీల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. కులవృత్తులు, చేతివృత్తులకు ప్రోత్సాహం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వ్యాపార అవకాశాలు, వసతిగృహాల్లో మౌలిక వసతుల మెరుగుదలతో పాటు బీసీ యువత ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కేవలం ఒక ఎన్నికల హామీ కాదు.. బీసీలకు రాజకీయంగా సాధికారత కల్పించాలనే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బీసీలకు న్యాయం.. బీసీలకు అవకాశం.. బీసీలకు అధికారం అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## జనసేన యువ నాయకుడు బొలిశెట్టి రాజేష్

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా వీక్షణం)

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముందుకెళ్తున్నారని జనసేన యువ నాయకుడు బొలిశెట్టి రాజేష్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

19 బుధవారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in

## స్వచ్ఛ కైకలూరు లక్ష్యంగా ముమ్మర పనులు: ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశాలు

కైకలూరు ఆగష్టు 18(ప్రజా వీక్షణం)

కైకలూరు పట్టణాన్ని అన్ని విధాలా శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రజా హామీల కమిటీ ఛైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలో పారిశుద్ధ్య పనులు వేగంగా సాగుతున్నాయి. ఆగస్టు నెల చివరి నాటికి కైకలూరును పూర్తిగా 'స్వచ్ఛ కైకలూరు' గా తీర్చిదిద్ది ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని ఎమ్మెల్యే అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఈ నేపథ్యంలో పట్టణంలో మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడటం, పంట కాలువల ప్రక్షాళన చేపట్టడం, వీధుల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం మరియు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా శుభ్రపరచడం వంటి కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, కైకలూరులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఏళ్ల తరబడి పూడికతో నిండిపోయి ఇబ్బందికరంగా మారిన ప్రధాన డ్రైనేజీలో పూడికతీత పనులను అధికారులు చేపట్టారు. ఈ పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిమర్రి జయ శ్యామల మాల్యాద్రి స్వయంగా పరిశీలించి, పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, యమ్.డి. జానీ, పట్టణ టీడీపీ అధ్యక్షులు పడమట వాసు, దైతగుంజ రామస్వామి, అద్దేపల్లి బ్రహ్మాజీ, గొట్టాపు సుధాకర్, గ్రామపంచాయతీ కార్యనిర్వాహక కార్యదర్శి ఫణి రాజకుమారి, పంచాయతీ సిబ్బంది టి. శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## కంటి ఆపరేషన్ చేయించుకున్న వైఎస్సార్‌సీపీ నేతకు వడ్డీ రఘురాం పరామర్శ

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పట్టణంలోని ఐదో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కాకర్ల శ్రీనివాస్ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు మంగళవారం ఆయనను పరామర్శించారు. శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం స్థానిక 18వ వార్డు తాళ్లముదునూరుపాడుకి చెందిన దాసి శీను సతీమణి చంద్రమ్మ ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న వడ్డీ రఘురాం నాయుడు బాధిత కుటుంబానికి రూ 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌చార్జిలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తాం ఎఐటియుసి నేతల హెచ్చరిక.






తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా వీక్షణం)

రాష్ట్రంలో ఉద్యోగ, కార్మికవర్గాల, శ్రమజీవుల సమస్యలు పరిష్కారమయ్యే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు తమ ప్రతిఘటన ఉధృతం అవుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎఐటియుసి రాష్ట్రసమితి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఆర్డీవో కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి డి.సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి పార్టీలు అధికారంలోకొచ్చి రెండేళ్లు పూర్తయినా ఇంతవరకు అందుకు తగిన ఆలోచనే చేయడం లేదన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించినా, కార్మికులకు అత్యంత కీలకమైన ప్రమాద బీమా పథకాన్ని పక్కన పెట్టడం దారుణమన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న జట్టు, హమాలీ, ఆటో, మోటారు ట్రాన్స్ పోర్ట్ కార్మికులు, వీధి విక్రేతలు, గిగ్ వర్కర్లు వంటి కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం విడివిడిగా పోరాడుతున్న వేర్వేరు రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడాలన్న ఉద్దేశ్యంతోనే ఎఐటియుసి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చిందని సోమసుందర్ వివరించారు. ఎఐటియుసి ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ నలభై నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేసి తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లు కార్మిక హక్కులను కాలరాశాయని తెలిపారు. యజమానులకు కార్మికులతో వెట్టి చాకిరీ చేయించడానికే ఈ కొత్త కోడ్లు తెచ్చారన్నారు. ప్రభుత్వం దిగి వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని వీర్రాజు హెచ్చరించారు. ఏఐటీయూసీ ఏరియా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ, వారిని అత్యంత దుర్భర పరిస్థితుల్లోకి నెట్టారని, వారికి కనీసవేతనం అమలు చేయడం లేదని, ఇచ్చే అరకొర వేతనాలు సైతం నెలల తరబడి ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. హార్టికల్చర్ యూనివర్సిటీ సిబ్బందిలో అప్ కాస్ లో ఉన్న కొందరిని కాంట్రాక్టు కార్మికులు గా మార్చి వారి వేతనాల్లో కోత విధించడం దారుణమన్నారు. ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డులో ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ప్రసూతి, వివాహ కానుక మొత్తాలను రెట్టింపు చేయాలని కోరారు. బోర్డు నిధులను ఇతర పథకాలకు మళ్లించుకోవడం తగదన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, డి.ఎ. బకాయిలు చెల్లించాలని, కనీస వేతనం 36 వేల రూపాయలు ఇవ్వాలని, ఖాళీపోస్టుల భర్తీలో మరణించిన, ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ రంగాల కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మరో వినతి పత్రాన్ని ఆర్డీవో సూర్యారావుకు అందచేశారు. పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, పాత డి.ఎ. బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధం చేయాలనీ, కార్మికులందరికి కనీస వేతనం రూ 36 వేలు ఇవ్వాలని , స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ఆ వినతి పత్రంలో డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, పెండింగులో ఉన్న 46 వేల పాత క్లెయిములు చెల్లించాలని, కోరారు. మున్సిపల్ కార్మికులు, ప్రాంతీయ గ్రామ పంచాయతీ వర్కర్స్, ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం , సి.డబ్ల్యూ.సీ., ఎస్. డబ్ల్యు.సి. గోడౌన్స్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ జట్టు కార్మిక సంఘాలు, అనుబంధం మినీ ట్రక్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్, ఏరియా ఆస్పత్రి సిబ్బంది, గోదావరి గ్రామీణ భవననిర్మాణ కార్మికసంఘం, వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు , విజయదుర్గా భవన నిర్మాణ కార్మికసంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాణాసంచా నిల్వ కేంద్రాలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు...





## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు!

చింతలపూడి, ఆగస్టు 18 (ప్రజా వీక్షణం ):

ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చింతలపూడి మండలం వీరిశెట్టిగూడెం గ్రామంలోని బాణాసంచా నిల్వ కేంద్రాలు మరియు హోల్‌సేల్ టపాకాయల దుకాణాలపై అధికారులు ఆకస్మికంగా విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో చింతలపూడి ఎస్ఐ సతీష్ కుమార్ మరియు వారి సిబ్బంది పాల్గొని భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అగ్ని ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని యజమానులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నిల్వ కేంద్రం వద్ద తప్పనిసరిగా పనిచేసే స్థితిలో ఉన్న ఫైర్ ఎక్స్‌టింగూషర్లు, ఇసుక బకెట్లు మరియు తగినంత నీటి నిల్వ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అనుమతించబడిన పరిమితికి మించి బాణాసంచాను నిల్వ చేయకూడదని, గడువు ముగిసిన లైసెన్స్‌లను వెంటనే రెన్యూవల్ చేసుకోవడంతో పాటు స్టాక్ రిజిస్టర్‌ను పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. నిల్వ కేంద్రాల్లో విద్యుత్ వైరింగ్ లోపాలు లేకుండా చూసి షార్ట్ సర్క్యూట్లకు అవకాశం ఇవ్వకూడదని హెచ్చరించారు. గోడౌన్ల లోపల, పరిసరాల్లో పొగతాగడం పూర్తిగా నిషేధమని, ప్రమాదకర హెచ్చరిక బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు సులభంగా బయటకు వచ్చేలా ఎగ్జిట్ పాయింట్లు ఉండాలని, టపాకాయల బాక్సులను క్రమ పద్ధతిలో అమర్చాలని సూచించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఆ దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా నిల్వ చేస్తే ఎంతమాత్రం సహించేది లేదన్నారు. అక్రమ బాణాసంచా నిల్వలు లేదా తయారీదారుల గురించి ఎలాంటి సమాచారం ఉన్నా డైల్ 112 కు గానీ, చింతలపూడి ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796675 కు గానీ సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని డీఎస్పీ తెలిపారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాజ్జి)



తాడేపల్లిగూడెం ప్రతినిది ఆగస్టు 18 (ప్రజా వీక్షణం)

పెంటపాడు మండలంలోని రాచర్ల గ్రామంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాజ్జి) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన, నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాజ్జి) మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధిని వేగవంతం చేస్తూనే అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ముందుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకట్రావు, గంధం సతీష్, అర్ధగట్ల గంగరాజు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, నేక్కలపూడి వీర్రాజు, కుందేటి రామకృష్ణ, కోళ్ల సత్తిబాబు, నేదే బాపిరాజు, కరటూరి ఆనందరావు, ముళ్లపూడి లక్ష్మణరావు, ముల్లపూడి సంజీవరావు, కోయనమూడి శివానందం, కుందేటి సురేంద్రతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# కైకలూరులో ఘనంగా “కూటమి ప్రభుత్వం రెండేళ్ళ నమ్మకం” కార్యక్రమం





## ఇంటింటికీ తెలుగుదేశం -- ప్రజల ముంగట్లోకి సంక్షేమ, అభివృద్ధి పథకాలు

## ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు

కైకలూరు, ఆగస్టు 18 (ప్రజా వీక్షణం ):

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం పరిధిలోని 122వ బూత్‌లో “కూటమి ప్రభుత్వం రెండేళ్ళ నమ్మకం” -- అభివృద్ధి, సంక్షేమం, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం అత్యంత వైభవంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు పార్టీ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు, విద్య, ఐ.టి, మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ సుశిక్షిత సారథ్యంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్-5 కన్వీనర్ పోలవరపు లక్ష్మీరాణి పర్యవేక్షణలో నాయకులందరూ బూత్ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పూసగుచ్చినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనా వైభవాన్ని, గత రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ, ఈ విషయాలను తెలియజేసే కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజల సమస్యలను నేతలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తల నుంచి అపూర్వ స్పందన లభించింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి. రాధకృష్ణ, ప్రముఖ నాయకులు వీరాబత్తిన సుధ తదితరులు ఈ ఇంటింటి ప్రచారంలో ముందుండి నడిచారు. వీరితో పాటు క్లస్టర్ పరిధిలోని బూత్ స్థాయి కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, రాష్ట్రాన్ని పునర్నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని, ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో.. విద్యా ప్రమాణాల పరిరక్షణ

(రచయిత: హెచ్. ప్రతాప్)

పాఠశాలలో భవనం ఉంది.. బెంచీలు ఉన్నాయి.. పుస్తకాలు ఉన్నాయి.. సాంకేతిక పరికరాలూ ఉన్నాయి. కానీ బోధించాల్సిన ఉపాధ్యాయుడు లేకపోతే ఇవన్నీ నిర్జీవమే. తరగతి గదిలో ఉపాధ్యాయుడి స్థానం ఎవరూ భర్తీ చేయలేరు. అందుకే తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీని సాధారణ నియామక ప్రక్రియగా కాకుండా విద్యా ప్రమాణాలను కాపాడే అత్యవసర చర్యగా చూడాలి. తెలంగాణ ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో సుమారు 19 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గత విద్యా శాఖ గణాంకాలు వెల్లడించాయి. వీటిలో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులే 10 వేలకు పైగా, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 4,400కు పైగా ఉన్నాయి. మరోవైపు 2023లోనే ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలల్లో దాదాపు 4,800 ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు నమోదైంది. అంటే సమస్య ఒక్క ఏడాదిలో ఏర్పడింది కాదు.. ఏళ్లుగా పేరుకుపోయిన లోటు. ఈ లోటు ప్రభావం ముందుగా విద్యార్థిపైనే పడుతుంది. ఒక ఉపాధ్యాయుడు రెండు, మూడు తరగతులను చూసుకోవాల్సి వస్తే వ్యక్తిగత శ్రద్ధ తగ్గుతుంది. పాఠ్యాంశాల పూర్తిస్థాయి బోధనకు సమయం సరిపోదు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదు.. ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకత, ప్రశ్నించే స్వభావం కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత సున్నితమైనది. అందుకే ‘ఖాళీ ఏర్పడిన తర్వాత నియామకం’ కాకుండా ‘ఖాళీ ఏర్పడకముందే ప్రణాళిక’ అవసరం. పదవీ విరమణలు, బదిలీలు, పదోన్నతులు, కొత్త పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యను ముందుగానే లెక్కించి ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ అవసరాన్ని అంచనా వేయాలి. దీనికి అనుగుణంగా వార్షిక ఉపాధ్యాయ నియామక క్యాలెండర్ రూపొందించాలి. గణితం, విజ్ఞానం, ఆంగ్లం వంటి కీలక సబ్జెక్టుల్లో ఖాళీలను అత్యవసర ప్రాతిపదికన భర్తీ చేయాలి. మారుమూల ప్రాంతాల్లో పనిచేసే వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో అతిథి ఉపాధ్యాయులను నియమించినా, అది శాశ్వత నియామకానికి ప్రత్యామ్నాయం కాకూడదు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుడు--విద్యార్థి నిష్పత్తి, ఖాళీలు, బోధించాల్సిన సబ్జెక్టులు ప్రజలకు అందుబాటులో ఉండేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఖాళీలను జిల్లా, మండలం, పాఠశాల, సబ్జెక్టు వారీగా పర్యవేక్షించే డిజిటల్ వ్యవస్థ ఉంటే సమస్యను ముందుగానే గుర్తించవచ్చు. విద్యపై పెట్టుబడి అంటే కేవలం భవనాలు నిర్మించడం కాదు.. బోధించే మనుషుల్లో పెట్టుబడి పెట్టడం. ఒక మంచి ఉపాధ్యాయుడు వందలాది జీవితాలను మార్చగలడు. అందుకే ఖాళీ పోస్టుల భర్తీని ఆలస్యం చేయడం అంటే విద్యార్థుల విలువైన విద్యా కాలాన్ని కోల్పోవడమే. తరగతి గది ఖాళీగా ఉండకూడదు.. ఉపాధ్యాయుడి కుర్చీ ఖాళీగా ఉండకూడదు. అదే తెలంగాణ విద్యా భవిష్యత్తుకు నిజమైన భరోసా.

# అశ్వారావుపేటలో వైభవంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ....సినీ నటుడు సుమన్‌ను సత్కరించిన డాక్టర్. భూక్యా ప్రసాద్ రావు

అశ్వారావుపేట, ఆగస్టు 18 ( ప్రజా వీక్షణం ప్రతినిధి ఎల్లే రవీంద్ర):



తెలంగాణ వీరుడు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు అశ్వారావుపేట పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై పాపన్న సేవలను స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా అశ్వారావుపేట పట్టణంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ విగ్రహ ఏర్పాటు భవిష్యత్ తరాలకు ఆయన చరిత్రను నిరంతరం గుర్తుచేస్తుందని ప్రముఖులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటుడు సుమన్ గౌడ్‌ను అశ్వారావుపేట వెన్నెల హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ భూక్యా ప్రసాద్ రావు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వీరిద్దరి కలయిక ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా డాక్టర్ భూక్యా ప్రసాద్ రావు మాట్లాడుతూ, “పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని, అణగారిన వర్గాల హక్కుల కోసం పాలకులను ఎదిరించి పోరాడిన గొప్ప యోధుడని” కొనియాడారు. ఆయన ధైర్యం, సాహసం నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరూ కలిసి “జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్” అంటూ నినాదాలు చేయడంతో అశ్వారావుపేట ప్రాంగణమంతా మార్మోగింది.

# ఉరిశిక్షను రద్దు చేయండి

## ఇతర సులువైన మరణాలను ప్రసాదించండి

## సుప్రీంలో దాఖలైన పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ,ఆగస్ట్18( ప్రజా వీక్షణం ):

మరణశిక్ష పడిన దోషులను ఉరిశిక్ష నుంచి తప్పించి, సులువుగా మరణించే ప్రక్రియను చేపట్టాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. భారతీయ శిక్షా స్మృతిలో భాగంగా కొన్ని కేసుల్లో ఉరి తీస్తున్న విషయం తెలిసిందే. అయితే ఉరి వేసి దోషిని చంపే ప్రయత్నాలను ఆపేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. ఉరికి బదులుగా, మరేదైనా నొప్పిలేని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. కాలం చెల్లిన ఉరి విధానాన్ని బహిష్కరించి, దాని స్థానంలో నొప్పి లేకుండా మరణశిక్షను అమలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సుప్రీంలో పిటీషన్ దాఖలైంది. అయితే ఆ పిటీషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఇక ఈ కేసులో ఇదే తుది తీర్పు కాదని, భవిష్యత్తులో ఈ అంశాన్ని మళ్లీ ప్రస్తావించవచ్చు అని, ఒకవేళ ప్రత్యామ్నాయ మరణాలపై ఏవైనా శాస్త్రీయ ఆధారాలు ఉంటే, దాని ప్రకారం మరణశిక్షను అమలు చేయవచ్చని కోర్టు తన తీర్పులో అభిప్రాయపడింది. ప్రస్తుతం రిట్ పిటీషన్‌ను డిస్మిస్ చేస్తున్నామని, కానీ భవిష్యత్తులో రాజ్యాంగం ధర్మాసనం ఈ విధానంపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉంటుందని కోర్టు తెలిపింది. శాస్త్రీయ విధానాల్లో మరణశిక్షను అమలు చేసే అంశంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని స్వేచ్ఛగా తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా 2017లో ఈ పిల్ దాఖలు చేశారు. సీఆర్పీసీలోని సెక్షన్ 354(5) కింద ఉరి ద్వారా మరణశిక్షను అమలు చేసే వారు. అయితే ఆ సెక్షన్‌ను సవాల్ చేస్తూ కోర్టులో పిటీషన్ వేశారు. మరణశిక్ష అమలులో భాగంగా ఉరికి బదులుగా ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వాలని పిటీషనర్ అభిప్రాయపడ్డారు. అనేక దేశాలు ఉరి తీయడానికి బదులుగా ప్రత్యామ్నాయ రీతిలో మరణశిక్షలను అమలు చేస్తున్నాయన్నారు. మరణశిక్ష అమలు రీతిలపై ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి తెలిపారు. విషపూరిత ఇంజెక్షన్ ద్వారా మరణశిక్ష అమలు చేసే విధానం విజయవంతంగా జరగడంలేదని సీనియర్ న్యాయవాది మీనాక్షి ఆరోరా వాదించారు. ఈ అంశంలో కమిటీని ఏర్పాటు చేయాలని ఆ న్యాయవాది కోరారు.

# డోర్ టూ డోర్ ప్రచారంతో హోరెత్తిన బొర్రం పాలెం.. గడప గడపకూ సంక్షేమ పథకాలు!

టీ. నరసాపురం, ఆగస్టు 18:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘డోర్ టూ డోర్’ (గడప గడపకూ) ప్రచార కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, ఘనవిజయంగా ముగిసింది. అలాగే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గండబోయిన శ్రీనివాసరావు ప్రత్యేక ఆధ్వర్యంలో మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు శివంగుల సత్యనారాయణ సారథ్యంలో ఈ కార్యక్రమం మరింత అట్టహాసంగా సాగింది. అంతేకాకుండా ఈ ప్రజా చైతన్య కార్యక్రమంలో బూత్ ఇంచార్జులు, టీ. నరసాపురం మండల ఎస్సీ సెల్ నాయకులు పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లారు. ముఖ్యంగా ప్రముఖ నాయకులు బచ్చుల వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారిక్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా... ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు ప్రజలకు కూలంకషంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా వారు భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.





# పిల్లల భద్రత, సంక్షేమం, ఆరోగ్యం, విద్య, వసతుల పై ప్రత్యేక దృష్టి అడిషనల్ కలెక్టర్ రవి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజా వీక్షణం న్యూస్)

జిల్లాలోని చైల్డ్ కేర్ ఇన్స్టి ట్యూషన్స్ లో పిల్లల భద్ర త, సంక్షేమం, ఆరోగ్యం, విద్య, వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అడిష నల్ కలెక్టర్ రవి అధికారు లను ఆదేశించారు. మంగ ళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. గత త్రైమాసిక తనిఖీల్లో గుర్తించిన లోపాలు, కమిటీ సూచనలు, పెండింగ్ అంశాలను సమీక్షించి, యాజమాన్యాలు తీసు కున్న చర్యలపై ఎటిఆర్ లను పరిశీలించారు. పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించి ఎ టి ఆర్ లు సమర్పించాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించా రు. బుధవారం నుంచి చేపట్టనున్న తనిఖీ లను సంబంధిత శాఖల సమన్వ యంతో సమర్థవంతంగా నిర్వహించి పిల్లలకు మెరు గైన రక్షణ, సంరక్షణ అందే లా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమా వేశం లో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, బాల రక్షా భవన్ కో..ఆర్డినేటర్ అవంతి, పరకాల సీడీపీఓ సింధు రాణి, డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్షన్ కమిటీ సభ్యులు, సి సి ఐ ల ప్రతినిధులు పాల్గొన్నా రు.




# అనుమతులు లేకుండా కమర్షియల్ ఫ్లెక్సీలు ముద్రిస్తే చర్యలు తప్పవు

## -- ఫ్లెక్సీ తయారీ దారులకు బల్దియా కమిషనర్ వెంకన్న హెచ్చరిక

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజా వీక్షణం న్యూస్)

గ్రేటర్ వరంగల్ నగర పరిధి లో బల్దియా అనుమతులు లేకుండా కమర్షియల్ ఫ్లెక్సీలు ముద్రించినా, అనధికా రికంగా ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తప్పవని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న హెచ్చరించా రు. మంగళవారం బల్దియా కార్యాలయంలో ఫ్లెక్సీ తయారీదారులతో సమా వేశమైన కమిషనర్ నిబంధ నలపై అవగాహన కల్పిం చారు. ప్రభుత్వ స్థలాలు, భవనాలు, జంక్షన్లు, మీడి యన్లు, డివైడర్లు, విద్యుత్ స్తంభాలు, చెట్లపై కమర్షి యల్ ఫ్లెక్సీల ఏర్పాటును అనుమతించబోమన్నారు. అనుమతులు పొందిన ప్రాంతాల్లో మాత్రమే ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలతో పాటు అవసరమైతే క్రిమిన ల్ కేసులు నమోదు చేస్తా మని హెచ్చరించారు. ఫ్లెక్సీ తయారీదారుల కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి నిబంధన లు, ఆదేశాలను ఎప్పటిక ప్పుడు తెలియజేస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా అగ్నిమాపక అధికారి శంకర్ లింగం, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

19 బుధవారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in


## కుళాయిల్లో కలుషిత నీరు.. ప్రజలకు కష్టాలు పైపులైన్లు మార్చాలని మహిళల డిమాండ్

### దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహిళలు నిరసన

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 18 (ప్రజా వీక్షణం)

పెంటపాడు మండలంలోని కస్పా పెంటపాడు గ్రామంలోని ఇందిరా కాలనీ--తూర్పు మాలపల్లి ప్రాంతంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం మహిళలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇందిరా కాలనీ ప్రజలు ఏళ్ల తరబడి కలుషిత నీటితో ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీరు పసుపు రంగులో, బురద కలిసిన విధంగా వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీటిని తాగేందుకు, వంటకు వినియోగించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు.వెంటనే పాత పైపులైన్లను మార్చి, పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఇండియన్ మిషన్ మండల కన్వీనర్ తోంపల రాజు మాట్లాడుతూ కలుషిత నీటిని వినియోగించడం వల్ల పిల్లలు, మహిళలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం కలుషిత నీటి నమూనాలను అధికారులకు చూపించి, సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.మౌనిక, ఎం.ధనలక్ష్మి, ఏ.సత్యవతి, డి.రమణమ్మ, ఎం.కృష్ణవేణి, ఏ.గుణవతి, పి.వరలక్ష్మి, వి.కోటమ్మ, సిహెచ్. రోజారాణి, ఎం.రాజేశ్వరి, వి.పల్లవి, టి.నాగమణి, పి.ప్రశాంతి, సి.చాముండేశ్వరి, బత్తిన సూర్యప్రకాష్, ఆదాడ శ్రీను, కురాకుల పవన్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి బండ్‌పై సందర్శకులకు బ్యాటరీ వెహికల్ సేవలు

### సేవలను ప్రారంభించిన వరంగల్ పశ్చిమఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజా వీక్షణం న్యూస్)

భద్రకాళి బండ్‌పై సందర్శ కుల సౌకర్యార్థం బ్యాటరీ వెహికల్ సేవలు మంగళ వారం అందుబాటులోకి వచ్చాయి. వరంగల్ పశ్చి మ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతి థిగా హాజరై బ్యాటరీ ఆప రేటెడ్ వెహికల్‌ను ప్రారం భించారు. కుడా సీపీఓ అజిత్ రెడ్డి వెహికల్‌ను నడపగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న తదితరులు భద్ర కాళి బండ్‌పై ప్రయాణించా రు.ఫాతిమా కెనరా బ్యాంక్ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో కొనుగోలు చేసిన బ్యాటరీ వెహికల్‌ను కుడాకు అంద జేసింది. సందర్శకులకు బండ్‌పై సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించేందు కు ఈ సేవలను అందుబా టులోకి తీసుకొచ్చారు.కార్యక్రమంలో కుడా ఈఈ భీమ్‌రావు, కెనరా బ్యాంక్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## సర్వాయి పాపన్న బహుజన హక్కుల ఉద్యమాలకు దిక్సూచి - నేదునూరి జ్యోతి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజా వీక్షణం న్యూస్)

కుల వివక్ష, అసమానత లు, దోపిడీకి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న అని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. మంగళ వారం హనుమకొండ అశోక కాంప్లెక్స్ వద్ద బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న నేటి తరానికి ఆదర్శమ న్నారు. అన్యాయ పన్నుల కు వ్యతిరేకంగా తిరుగు బాటు చేసి, శత్రు సైన్యాల ను ఎదురించి ప్రజల కోసం పోరాడారని కొనియాడారు కార్యక్రమంలో బీసీ హక్కు ల సాధన సమితి రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి నేదు నూరి రాజమౌళి, డి.ప్రవీణ్ కుమార్, ఎర్ర నాగరాజ్, రమేష్, తిక్క సూర్య, కృష్ణ మంద జ్యోతి, కట్కూరి సరిత, మదాసి స్వరూప, పరిమళ తదితరులు పాల్గొన్నారు.



## కిట్స్ వరంగల్ లైబ్రరీ అసిస్టెంట్ డాక్టర్ ఎం. అరుణ్ కుమార్‌కు ప్రతిష్టాత్మక 'ఎంఏఎల్‌ఏ బెస్ట్ లైబ్రేరియన్ అవార్డు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజా వీక్షణం న్యూస్)



కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్ లైబ్రరీ అసిస్టెంట్ డాక్టర్ ఎం. అరుణ్ కుమార్ ప్రతిష్టాత్మ క 'మద్రాస్ లైబ్రరీ అసోసి యేషన్ (ఎంఏఎల్ఏ) బెస్ట్ లైబ్రేరియన్ అవార్డు-- 2026'కు ఎంపిక య్యారు. చెన్నై కొట్టూరుపురంలోని అన్నా శతజ యంతి గ్రంథా లయంలో ఆగస్టు 16న డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథ న్ 134వ జయంతి సంద ర్భంగా నిర్వహించిన జాతీ య గ్రంథాలయ నిపుణుల దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ప్రదానం చేశారు. లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ రంగంలో విశేష సేవలు, అంకిత భావాన్ని గుర్తించి డాక్టర్ అరుణ్ కుమార్‌ను ఈ పురస్కారం తో సత్కరించారు.మద్రాస్ విశ్వవిద్యాలయం ఉపకుల పతి డాక్టర్ ఎస్. ఆర్మ్‌స్ట్రాం గ్, ద్రావిడ విశ్వవిద్యాల యం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎం. దొర స్వామి చేతుల మీదుగా అవార్డును అందుకున్నా రు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధి కారి పి. నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫె సర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, పీఆర్వో డా. డి. ప్రభాకరా చారి, అధ్యాపక, బోధనేత ర సిబ్బంది, విద్యార్థులు డాక్టర్ అరుణ్ కుమార్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




## బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### -- విగ్రహ కన్వీనర్ చిర్ర సుమన్ గౌడ్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజా వీక్షణం న్యూస్)

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గడ్డపై మహోన్నత వ్యక్తిత్వం కలి గిన యోధుడని, సామాజి క, ఆర్థిక, రాజకీయ అస మానతలను ప్రశ్నిస్తూ అణ గారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడారని విగ్రహ కన్వీనర్ చిర్ర సుమన్ గౌడ్ అన్నారు. ముచ్చర్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న చిర్ర సుమన్ గౌడ్ మాట్లాడుతూ.. ఆత్మ గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా భాగ స్వామ్యం, అధికారం లో భాగస్వామ్యం కోసం పాపన్న పోరాడిన మహా యోధుడని కొనియాడారు.సర్వాయి పాపన్న జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశం తో ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించే లా గత ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. ప్రస్తుత ప్రభు త్వం ట్యాంక్‌బండ్‌పై సర్వా యి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోందని తెలి పారు. పాపన్న స్ఫూర్తితో అణగారిన బహుజన వర్గాలు రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు చిర్ర నాగరాజు గౌడ్, చిర్ర సోమయ్య గౌడ్, చిర్ర రామ న్న గౌడ్, రాపర్తి రాజేందర్ యాదవ్, మడూరి మనోహ ర్, చిర్ర సత్యం,సాంబయ్య, అరెల్లి సతీష్, మల్రాజు శ్రీధ ర్ యాదవ్, శ్రవణ్, గణేష్, బొమ్మెర వంశీ, రాజేష్ గౌడ్, శ్రీరామ్, సీతారాం,పున్నాం, కానూరు గణేష్, గోపగాని దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ చింతగట్టు నూతన గ్రామ కమిటీ ఎన్నిక

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజా వీక్షణం న్యూస్)

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలం చింతగట్టు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మండల ఇన్‌చార్జ్ గంగారపు శ్రీని వాస్ మాదిగ, కో-ఇన్‌చార్జ్ రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పుల్ల వంశీ మాదిగ, అధికార ప్రతినిధి గా దామెర వేణుగోపాల్ మాదిగ, ప్రధాన కార్యదర్శు లుగా నమిండ్ల అంజి మాది గ, నద్దునూరి భానుచందర్ మాదిగ, కోశాధికారిగా నద్దునూరి వినయ్ మాదిగ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షు లుగా పుల్ల సాగర్, దామెర మనోహర్, దాట్ల వంశీ, నద్దునూరి రాయుడు, కార్యదర్శులుగా నద్దునూరి రాజు, మేకల రాజేందర్, నద్దునూరి చేరణ్, నద్దు నూరి రాహుల్, సహాయ కార్యదర్శులుగా నద్దునూరి కార్తీక్, నద్దునూరి విల్సన్, పుల్ల సతీష్, పుల్ల అంజిత్, నమిండ్ల బాలు ఎన్నికయ్యారు.



## అర్ధరాత్రి పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపు

### బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆగ్రహం నర్సంపేటలో ఉద్రిక్తత

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 18 (ప్రజా వీక్షణం న్యూస్)

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహా న్ని సోమవారం అర్ధరాత్రి అధికారులు తొలగించడం తో నర్సంపేట, నల్లబెల్లి ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితు లు నెలకొన్నాయి. విగ్రహ ఏర్పాటుకు అనుమతులు లేవని అధికారులు పేర్కొ న్నట్లు సమాచారం.విగ్రహం తొలగింపు విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసనలకు సిద్ధం కావడం తో పోలీసులు పలువురు ముఖ్య నేతలు, ప్రజాప్రతి నిధులను ముందస్తుగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. నర్సంపేట, నల్లబెల్లి ప్రాం తాల్లో భారీగా పోలీసులను మోహరించి భద్రతను కట్టు దిట్టం చేశారు. విగ్రహం తొలగింపును నిరసిస్తూ నల్లబెల్లిలో బంద్‌కు పిలు పునివ్వగా వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. బీఆర్ఎస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దిష్టిబొమ్మలను దహ నం చేసి నిరసన తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపుపై ఆయన కుటుంబ సభ్యులు ఆవేద న వ్యక్తం చేస్తూ, విగ్రహాన్ని పునరుద్ధరించాలని కోరా రు. మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ శాంతియుతంగా నిర సన తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులను అరెస్టు చేయడం సరికాదని, వారి ని వెంటనే విడుదల చేయా లని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పుట్టినరోజు సందర్భం గా కాంగ్రెస్ శ్రేణులు వేడు కలు నిర్వహిస్తుండగా, మరోవైపు పెద్ది విగ్రహం తొలగింపు రాజకీయంగా దుమారం రేపింది.





ప్రజావీక్షణం
దినపత్రిక



# సంక్రాంతి బరిలో మెగా 158 మూవీ




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం మెగా158 నుంచి సినీ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రాన్ని సంక్రాంతి 2027 కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అనుకున్న ప్లాన్ ప్రకారం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే దాదాపు 40 రోజుల చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. సినిమాకు సంబంధించి ఫస్ట్ హాఫ్ ఎడిటింగ్ దాదాపు పూర్తయి లాక్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బ్జడెట్‌తో ఈ విజువల్ స్పెక్టాకిల్‌ను నిర్మిస్తోంది. మెగాస్టార్ పుట్టినరోజైన ఆగస్ట్ 22న సినిమా నుంచి అదిరిపోయే అఫీషియల్ అప్‌డేట్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మన శంకర వరప్రసాద్ గారు లాంటి బ్లాక్ బస్టర్, వాల్తేరు వీరయ్య లాంటి కాంబో కావడంతో ఈ సినిమా మీద కూడా ముందు నుంచి అందరి ఫోకస్ ఉంది. ఇప్పటికే సంక్రాంతికి అనిల్ రావిపూడి వెంకటేష్ కళ్యాణ్ రామ్ సినిమా. రవితేజ శ్రీవిష్ణు ఎంటర్‌టైనర్, శర్వానంద్– శ్రీనువైట్ల కాంబో చిత్రం, ప్రశాంత్ వర్మ 'మహాకాళి', సాయి దుర్గా తేజ్ సంబరాల ఏటిగట్టు సినిమాలు ఉండగా ఇప్పుడు మెగాస్టార్ సినిమా కూడా అదే సీజన్ మీద కన్నేయడంతో ఏం జరగనుంది అనేది చూడాలి.

# డిసి చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసలు

తమిళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న 'డీసీ' చిత్రంపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే రూ.85 కోట్ల వసూళ్లను సాధించి, రూ.100 కోట్ల క్లబ్ దిశగా దూసుకెళ్తున్న ఈ సినిమాపై ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఈ సినిమా ఒక అద్భుతమైన తమిళ క్లాసిక్ అని, సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా చూడాల్సిన చిత్రమని ఆయన కొనియాడారు. ఈ చిత్రాన్ని అర్థం చేసుకోగలిగే వారికి ఇది ఒక కవితలా ఉంటుందని' బన్నీ అభివర్ణించారు. ఇక దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మేకింగ్ స్టైల్‌కు తాను ఫిదా అయ్యానని తెలుపుతూ, చిత్ర బృందం మొత్తానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సినిమాకు ప్రాణం పోసిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పనితీరును అబ్సల్యూట్ మాస్టర్ బూస్టర్‌గా బన్నీ అభివర్ణించారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిందని ఆయన పేర్కొన్నారు. నటీనటుల విషయానికి వస్తే, వామికా గబ్బి నటన అద్భుతమని మెచ్చుకుంటూనే, ప్రధాన పాత్రలో హీరోగా నటించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ నటనను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. తన మిత్రుడు లోకేష్ కనగరాజ్ తనకు ఎల్లప్పుడూ ఒక గొప్ప మద్దతుగా ఉంటారని అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. విడుదలైన కొద్ది కాలంలోనే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతూ, సినీ వర్గాల్లో 'డీసీ' మూవీ హాట్ టాపిక్‌గా మారింది.

# అక్టోబర్ 2న రానున్న సందీప్ కిషన్ సిగ్మా




కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవు తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు మరియు ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో, రాబోయే రోజుల్లో టీజర్, పాటలతో పాటు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇకపోతే ఈ సినిమాలో అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ సినిమాలో 'మ్లలెపూల పల్లకి బంగారు పల్లకి' అంటూ సాగే పాటలో రామ్ చరణ్ అయ్యప్ప మాలధారణలో కనిపిస్తారని.. కొన్ని పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీటిపై రామ్‌చరణ్ టీమ్ తాజాగా స్పందించింది. అవి రూమర్స్ అంటూ ఖండించింది. అసత్యాలను ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి చేసింది.




# జీ5లో స్ట్రీమింగ్ కానున్న జననాయకుడు

కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ పొలిటికల్ థ్రిల్లర్ సినిమా త్వరలోనే ఓటీటీ ప్రేక్షకులను అలరించనుంది. సెన్సార్ సమస్యలు మరియు వివిధ కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎట్టకేలకు జూలై 23న థియేటర్లలో విడుదలైంది. థియేట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీని ప్రముఖ డిజిటల్ ఎ÷–లాట్‌ఫామ్ జీ5 (జిఇఇ5) సంస్థ అధికారికంగా ఓటీటీలోకి తీసుకువస్తోంది. ఆగస్టు 21వ తేదీ నుంచి ఈ సినిమా జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక వెల్లడించారు మేకర్స్. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ఒకేసారి ఈ డిజిటల్ ప్రీమియర్ అందుబాటులోకి రానుంది. అయితే, హిందీ వెర్షన్ మాత్రం కొద్ది వారాల తర్వాత స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో పూజా హెగ్డే, మమిత బైజు, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. విజయ్ కెరీర్‌లో చివరి సినిమా కావడంతో పాటు థియేటర్లలో ఈ చిత్రాన్ని మిస్సయిన అభిమానులు ఓటీటీలో చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# ఇరుముడికి యూ/ఎ సర్టిఫికెట్

## రామ్‌చరణ్ గెస్ట్ రోల్ ప్రచారాలను ఖండించిన టీమ్

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com